www.vishalabharati.com
epaper:vishalabharati.com

గురువారం, హైదరాబాద్
04.04.2024
సంపుటి:2 సంచిక: 174

విశాల భారతి
తెలుగు దిన పత్రిక



# తైవాన్‌లో భారీ భూకంపం

- రిక్టర్ స్కేల్‌పై తీవ్రత 7.4గా నమోదు
- 9 మంది మృతి, 50 మందికి పైగా గాయాలు
- ఈ ఘటనతో జపాన్‌లో సునామీ
- నలుగురు మృతి

**విశాలభారతి,వెబ్ డెస్క్:**

తైవాన్‌లో బుధవారం ఉదయం భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్ పై దీని తీవ్రత 7.4 గా నమోదు అయ్యింది. ఈ ప్రకంపనల వల్ల జపాన్ లోని యోనాగుని ద్వీపంలో సునామీ సంభవించి నలుగురు మృతి చెందారు. మిగతా 2లో




- ఫ్యాక్టరీలో రియాక్టర్ పేలుడు
- డైరెక్టర్ సహా ఆరుగురు మృతి
- 10 మందికి గాయాలు
- ప్రమాద సమయంలో 50 మందికి పైగా కార్మికులు
- గాయాలైన వారి సంఖ్య మరింత పెరిగే ఛాన్స్
- సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి
- మెరుగైన వైద్యం అందించాలి, కేసీఆర్

# సంగారెడ్డిలో ఘోర ప్రమాదం

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

సంగారెడ్డిలోని ఎస్బీ ఆర్గానిక్స్ పరిశ్రమలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. హత్నూర మండలం చందాపూర్ వద్ద ఉన్న పరిశ్రమలో బుధవారం సాయంత్రం రియాక్టర్ పేలింది. ఈ ఘటనలో మృతుల సంఖ్య ఆరుకు చేరింది. ప్రమాదం జరిగిన వెంటనే స్పాట్‌లోనే ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. అందులో ఒకరు ఫ్యాక్టరీ డైరెక్టర్ ఉన్నట్లు ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు. ఆ ముగ్గురు మృతులు డైరెక్టర్ రవి, కార్మికులు దయానంద, సుబ్రహ్మణ్యం, సురేష్ పాల్‌గా గుర్తించారు. ఇక మరో 10 మంది కార్మికులకు తీవ్ర గాయాలు కూడా అయినట్లు తెలిపారు. ప్రమాదం సమయంలో ఆ పరిశ్రమలో 50 మంది కార్మికులు ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో ఈ ఘోర ప్రమాదంలో మృతులు, గాయాలైన వారి సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని స్థానికులు తీవ్ర భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు

## రోజూ లాగే బుధవారం కూడా ఎస్బీ ఆర్గానిక్స్

ఫ్యాక్టరీలో కార్మికులు పని చేస్తుండగా.. ఒక్కసారిగా రియాక్టర్ పేలిందని ప్రత్యక్ష సాక్ష్యులు వెల్లడించారు. రియాక్టర్ పేలడంతో మంటలు చెలరేగాయని.. అదే అగ్ని ప్రమాదానికి కారణం అయిందని తెలిపారు. ఈ ప్రమాదంలో ఎస్బీ ఆర్గానిక్స్ ఫ్యాక్టరీ డైరెక్టర్ రవితోపాటు మరో ఇద్దరు కార్మికులు అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. ఆ తర్వాత మరికొందరు కార్మికులు కూడా చనిపోయినట్లు వెల్లడించారు. ఈ ఘటనలో మరికొందరు కార్మికులకు కూడా తీవ్ర గాయాలు అయినట్లు చెప్పారు. విషయం తెలుసుకున్న ఫైర్ సిబ్బంది ఎస్బీ ఫ్యాక్టరీ వద్దకు చేరుకుని మంటలార్పేందుకు ప్రయత్నాలు చేపట్టారు. భారీగా ఎగిసిపడిన మంటలను అదుపు చేసేందుకు ఫైర్ సిబ్బంది.. తీవ్ర ప్రయత్నాలు చేశారు. మంటల్లో చిక్కుకుని కార్మికులు చేసే రోదనలతో ఆ ప్రాంతం మొత్తం భీతావహంగా మారిపోయింది. ఇక నాలుగు ఫైర్ ఇంజిన్లను రంగంలోకి దించి మంటలు ఆర్పే ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ పేలుడు ధాటికి ఎస్బీ ఫ్యాక్టరీలోని మరో రియాక్టర్ పేలే అవకాశం ఉందని ఫ్యాక్టరీ వర్గాలు చెబుతున్నాయి. ఒక వేళ ఆ రియాక్టర్ కూడా దాని ప్రభావం 3 కిలోమీటర్ల దూరం ఉంటుందని చెబుతున్నారు. దీంతో ఆ ప్రాంతంలో తీవ్ర భయాందోళనలు వ్యక్తం అవుతున్నాయి.



### సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి

ఎస్బీ పరిశ్రమ ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సహాయక చర్యలపై సమీక్షించిన సీఎం, సహాయక చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. పేలుడు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా రాష్ట్ర గవర్నర్ సి.పి.రాధాకృష్ణన్ ప్రమాద ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధితులకు అన్ని విధాలుగా అండగా ఉండాలని ప్రభుత్వానికి ఆదేశించారు.



### ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించాలి

మాజీ ముఖ్యమంత్రి కెసీఆర్ పరిశ్రమలో పేలుడువల్ల జరిగిన అగ్నిప్రమాదంలో పలువురు కార్మికులు మరణించడం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి చెందుతూ సంతాపం ప్రకటించారు. మరణించిన వారి కుటుంబ సభ్యులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పేలుడులో తీవ్రంగా గాయపడిన వారికి తక్షణమే మెరుగైన వైద్యం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.







## వయనాడ్‌లో రాహుల్ గాంధీ
# నామినేషన్

- ఈ ఎన్నికలు రాజ్యాంగం రక్షణకై జరుగుతున్న యుద్ధం
- వయనాడ్‌లో నుంచి పోటీ గౌరవంగా భావిస్తున్నా
- ప్రియాంక గురించి ఆలోచించినట్లే వయనాడ్ ప్రజల గురించి ఆలోచిస్తాను
- భారీ రోడ్ షో తో నామినేషన్ దాఖలు
- ప్రియాంకా గాంధీ, కేసీ వేణుగోపాల్ హాజరు

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

లోక్ సభ ఎన్నికలల్లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నామినేషన్ వేశారు. కేరళలోని తన సిట్టింగ్ స్థానం వయనాడ్ నుంచి రెండో సారి బరిలో దిగిన ఆయన, తన నామినేషన్‌ను బుధవారం దాఖలు చేశారు. రిటర్నింగ్ అధికారి అయిన వయనాడ్ జిల్లా కలెక్టర్‌కు నామినేషన్ పత్రాలు సమర్పించారు. రాహుల్ నామినేషన్ కార్యక్రమానికి ఏఐసీసీ ప్రధాన కార్యదర్శులు ప్రియాంకా గాంధీ, కేసీ వేణుగోపాల్, కేరళకు చెందిన ఇతర ముఖ్యనేతలు హాజరయ్యారు.

### అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ

"2024 ఎన్నికలు ప్రజాస్వామ్యంతోపాటు భారత రాజ్యాంగం కోసం జరుగుతున్న యుద్ధం. ఒకవైపు మన దేశ ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని నాశనం చేయాలనుకునే శక్తులు ఉన్నాయి. మరోవైపు రాజ్యాంగాన్ని పరిరక్షించే కాపాడే శక్తి ఉంది. ఎవరు ఎటువైపు ఉన్నారో మీ అందరికీ చాలా స్పష్టంగా తెలుసు" అంటూ రాహుల్

## కాంగ్రెస్ దే అధికారం

- తుక్కుగూడ సభ సాక్ష్యంగా నిలవనుంది
- 6న జనజాతర బహిరంగ సభ
- సోనియా గాంధీ,మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ మ్యానిఫెస్టో విడుదల
- ఆరు గ్యారంటీలు వంద రోజుల్లో అమలు చేశాం
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

వివరాలు 2లో

## అందరి ఫోన్లను ట్యాప్ చేశారు

- నిందితులందరూ బయటకు వస్తారు
- కరువు కాంగ్రెస్ తెచ్చిందంటూ బీఆర్ఎస్ దుష్ప్రచారం
- వర్షాభావ పరిస్థితులపై కేటీఆర్ అవగాహన లేదు
- మిషన్ భగీరథ తప్పుడు పథకం
- మంత్రి శ్రీధర్ బాబు

వివరాలు 2లో

## కేసీఆర్ మతిభ్రమించింది

- ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
- కాంగ్రెస్ అధికారం రాకముందే వానకాలం పోయింది
- కృష్ణానది జలాల్లో రాష్ట్రవాటాను కాపాడలేకపోయారు
- కేసీఆర్ పదేళ్లు ప్రగతి భవన్ దాటి బయటికి రాలేదు

వివరాలు 2లో

## మంత్రి కొండా సురేఖకు లీగల్ నోటీసులు

- ఫోన్ ట్యాపింగ్ కేసులో కేటీఆర్ సంచలన నిర్ణయం
- పరువునష్టం దావా వేస్తూ నోటీసులు జారీ
- యెన్నం, కేకే మహేందర్ రెడ్డిలకు కూడా
- మీడియాకు కూడా స్ట్రాంగ్ వార్నింగ్

వివరాలు 3లో



## తాగునీటి కొరత కట్టడికి కసరత్తు

- జంట నగరాలపై ప్రభుత్వం స్పెషల్ ఫోకస్..
- మోడ్రన్ టెక్నాలజీతో వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంటు
- ప్రస్తుతం హైదరాబాద్‌కు సరిపోను తాగునీరు
- మెట్రోపాలిటన్ వాటర్ బోర్డు ఎండీ సుదర్శన్‌రెడ్డి



వివరాలు 3లో



# తైవాన్‌లో భారీ భూకంపం

మొదటిపేజీ తరువాయి

అయితే 25 ఏళ్లలో ఇంత భారీ స్థాయిలో భూకంపం సంభవించడం ఇదే తొలిసారి. 1999లో తైవాన్ లోని నాంటౌ కౌంటీలో 7.2 తీవ్రతతో సంభవించిన భూకంపంలో 2,500 మందికి పైగా మరణించగా, 1,300 మందికి పైగా గాయపడ్డారు. భూకంప కేంద్ర బిందువైన హువాలియన్ కౌంటీలో నలుగురు మృతి చెందినట్లు స్థానిక అగ్నిమాపక శాఖ అధికారులు తెలిపారు. హువాలియన్లో రాళ్లు పడటంతో 50 మందికి పైగా గాయపడ్డారు. భూకంపం హువాలియన్ లోని భవనాలను కూడా దెబ్బతీసింది. ఈ ప్రకంపనల వల్ల తైవాన్ అంతటా రైలు సేవలను నిలిపివేశారు. పాఠశాల తరగతులను రద్దు చేశారు.

భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 7.4గా నమోదైనట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే (యూఎస్జీఎస్) ప్రకటించగా, తైవాన్ భూకంప పర్యవేక్షణ సంస్థ రిక్టర్ స్కేలుపై 7.2గా నమోదైంది. ఉదయం 7.58 గంటలకు హువాలియన్ కు ఆగ్నేయంగా 18 కిలోమీటర్ల దూరంలో 35 కిలోమీటర్ల లోతులో ఈ భూకంపం సంభవించింది. కాగా.. ఈ భూకంపం వల్ల హువాలియన్ లోని ఐదంతస్తుల భవనం పాక్షికంగా మొదటి అంతస్తు కూలడంతో భవనం 45 డిగ్రీల కోణంలో వంగిపోయింది. కూలిన భవనానికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. మరోవైపు తైవాన్ అంతటా రైళ్ల రాకపోకలను నిలిపివేయడంతో పాటు రాజధాని తైపీలో భవనాలపై నుంచి టైల్స్ పడిపోయినట్లు వార్తలు వస్తున్నాయి.రెండో ప్రపంచ యుద్ధానికి ముందు నిర్మించిన నేషనల్ లెజిస్లేచర్ గోడలు, పైకప్పులకు కూడా నష్టం కలిగించిందని అసోసియేటెడ్ ప్రెస్ నివేదించింది. ఈ ప్రకంపనల వల్ల కొండచరియలు కూడా విరిగిపడ్డాయి. దీనికి సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. తైవాన్ లో భూకంపం సంభవించిన 15 నిమిషాల తర్వాత యోనాగుని ద్వీపంలో సుమారు 1 అడుగు సునామీ అలలను గుర్తించినట్లు జపాన్ అధికారులు తెలిపారు. జపాన్ వాతావరణ సంస్థ (జేఎంఏ) ఒకినావా ప్రావిన్స్ తీరప్రాంత వాసులకు సునామీ హెచ్చరికలు జారీ చేసింది మరియు 3 మీటర్ల వరకు సునామీ అలలు దేశ నైరుతి తీరాన్ని చేరుకునే అవకాశం ఉందని హెచ్చరించింది. జేఎంఏ ప్రకారం, 26 సంవత్సరాలలో ఒకినావాలో ఇది మొదటి సునామీ హెచ్చరిక.. 1998 లో ఇషిగాకి ద్వీపానికి దక్షిణాన 7.7 భూకంపం సంభవించిన తరువాత ఇదే మొదటి భూకంపం. కాగా.. ఒకినావా, కగోషిమా ప్రాంతాల నుంచి వచ్చే అన్ని విమానాలను నిలిపివేసిన జపాన్ ఎయిర్ లైన్స్ సునామీ హెచ్చరికలు ఉన్న ప్రాంతాలకు వెళ్లే విమానాలను దారి మళ్లించింది.

# వయనాడ్‌లో రాహుల్ గాంధీ నామినేషన్





మొదటిపేజీ తరువాయి

వ్యాఖ్యలు చేశారు.

## వయనాడ్లో భారీ రోడ్షో

అంతకుముందు వయనాడ్‌లో రాహుల్ గాంధీ భారీ రోడ్‌షో నిర్వహించారు. ఢిల్లీ నుంచి ముప్పాయనాడ్ గ్రామానికి హెలికాప్టర్‌లో చేరుకున్న రాహుల్, రోడ్డు మార్గం ద్వారా కాల్‌పెట్ట వరకు వెళ్లారు. అక్కడి నుంచి ప్రారంభమైన రాహుల్ రోడ్ షో వయనాడ్ కలెక్టర్ కార్యాలయం వరకు సాగింది. రాహుల్ రోడ్ షోకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, మద్దతుదారులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. "వయనాడ్‌లో ప్రతి వ్యక్తి నాకు ప్రేమ, అభిమానాన్ని అందించారు. సొంత వ్యక్తిలా చూసుకున్నారు. ఈ ప్రాంతం నుంచి లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తుండటం గౌరవంగా భావిస్తున్నాను. మిమ్మల్ని నేను ఓటర్లుగా భావించను. నా సోదరి ప్రియాంక గురించి ఎలా ఆలోచిస్తానో మీ గురించి అంతే. అందుకే వయనాడ్‌లో నాకు సోదరీమణులు, తల్లులు, సోదరులు ఉన్నారు" అని పేర్కొన్నారు. హస్తం పార్టీ సీనియర్ నేత కేసీ వేణుగోపాల్ రాహుల్ ప్రసంగాన్ని అనువదించారు.

## రాహుల్ X సురేంద్రన్

ఏప్రిల్ 26న మొత్తం 20 పార్లమెంట్ స్థానాలకు కేరళలో ఎన్నికలు జరగనున్నాయి. 2019 లోక్‌సభ ఎన్నికల్లో వయనాడ్ నుంచి బరిలోకి దిగిన రాహుల్, సమీప అభ్యర్థి పీపీ సునీర్ (సీపీఐ) పై 4.31 లక్షల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈసారి సీపీఐ తరఫున అనీ రాజా ఇక్కడ పోటీ చేస్తున్నారు. విపక్ష 'ఇండియా' కూటమి పార్టీ అయిన సీపీఐ అక్కడ అభ్యర్థిని బరిలోకి దించడం చర్చనీయాశంమైంది. అనీ రాజా కూడా బుధవారమే నామినేషన్ వేశారు. మరోవైపు, బీజేపీ తరఫున ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కె. సురేంద్రన్ పోటీలో దిగి రాహుల్కు గట్టి పోటీనిస్తున్నారు.





# కాంగ్రెస్ దే అధికారం

విశాలభారతి,స్టేట్ బ్యూరో:



తుక్కుగూడ సెంటిమెంట్‌తో ఇక్కడి నుంచే ఆరు గ్యారంటీలకు శ్రీకారం చుట్టి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి ఇక్కడి నుంచే 5 గ్యారంటీలకు శ్రీకారం చుట్టేందుకు సమయం ఆసన్నమైందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ నెల 6న జరగబోయే జనజాతర బహిరంగ సభ ఏర్పాట్లను ఆయనతో పాటు జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఏఐసీసీ సెక్రటరీ రోహిత్ చౌదరి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితాహరినాథ్‌రెడ్డిలతో కలిసి పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్శితులైన దేశ ప్రజలు కాంగ్రెస్ అధికారంలోకి తెచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కేంద్రంలో అధికారం కాంగ్రెస్ దే అని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను వంద రోజుల్లోనే అమలు చేశామన్నారు. 75రోజులు గడవక ముందే ఇందిరమ్మ పథకాన్ని తెచ్చామన్నారు. ప్రజలు మరోసారి దీవించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. జనజాతర సభకు లక్షలాదిగా పార్టీ శ్రేణులు తరలిరానున్నట్లు చెప్పారు. పార్టీ అధినేతలు ఖర్గే, రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీలు వస్తున్న ఈ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ దేశ నేతలు తుక్కుగూడకు మరోసారి రానున్నట్లు, 5 గ్యారంటీలకు ఇక్కడి నుంచే శ్రీకారం చుడతారని, అందుకు తనకు సంతోషంగా ఉందన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు దేప భాస్కర్‌రెడ్డి, చిగురింత పారిజాతనర్సింహారెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, చల్లా నర్సింహారెడ్డి, దెబ్బడగూడ మాజీసర్పంచ్ శ్రావణి, కూన యాదయ్య, పీసీసీ సెక్రటరీ జనకిరాం, కాకి ఈశ్వర్, ఇ.నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ మతిభ్రమించింది

విశాలభారతి,స్టేట్ బ్యూరో:



80 వేల పుస్తకాలు చదివిన కేసీఆర్కి అధికారం పోయాక మతిభ్రమించినట్లుందని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఎద్దేవా చేశారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో నిర్వహించిన కాంగ్రెస్ సన్నాహక సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కేవలం మూడు నెలలు మాత్రమే అయిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందే వానకాలం అయిపోయిందని మంత్రి పేర్కొన్నారు.

బీఆర్ఎస్ నేతలు రాజకీయ లబ్ధికోసమే, కరవు పేరుతో కాంగ్రెస్ పార్టీపై దుష్ప్రచారం చేస్తున్నారని మంత్రి జూపల్లి మండిపడ్డారు. కృష్ణానది జలాల్లో రాష్ట్రవాటాను కాపాడలేకపోయారని, జలాలపై హక్కు సాధించకపోగా రాయలసీమకు తరలించుకుపోతుంటే ఏం చేశారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నిర్మించిన మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోవడంతో నీటిని నిలుపుకోలేకపోయామని ఆవేదన చెందారు.

కల్వకుర్తి మహాత్మా గాంధీ ఎత్తిపోతల పథకం సంబంధించి కూడా 202122వ సంవత్సరంలో కృష్ణా నదిలో పుష్కలంగా నీళ్లు ఉన్నప్పటికీ, రైతుల పంటలకు కేసీఆర్ ప్రభుత్వం నీళ్లు వదలలేదని మంత్రి మండిపడ్డారు. వరి వేస్తే ఉరేనన్న కేసీఆర్, రైతుల దగ్గరికి వెళ్లి గిట్టుబాటు ధర అడగడం హాస్యాస్పదం అన్నారు. కేసీఆర్ ఈ రాష్ట్రాన్ని పదేళ్లు పాలించి ఏరోజు ప్రగతి భవన్ దాటి బయటికి రాలేదని, ప్రజల్ని పట్టించుకోలేదని దుయ్యబట్టారు.

కానీ ఇప్పుడు అధికారం కోల్పోవడంతో కాంగ్రెస్ పార్టీపై బురద జల్లడానికి మాత్రమే, రైతు పర్యటన చేస్తున్నారని మంత్రి జూపల్లి పేర్కొన్నారు. గడిచిన పది సంవత్సరాల కాలంలో అకాల వర్షాల వల్ల, కరవు పరిస్థితుల వల్ల పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇచ్చినట్లు నిరూపించనట్లయితే, తాను ఏ శిక్షకైనా సిద్ధమని మంత్రి సవాల్ విసిరారు. కేవలం 2023లో ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇచ్చినట్లు తెలిపారు. 2023 ఇవ్వడానికి కారణం కేవలం జనాల ఓట్ల కోసం మాత్రమేనని రైతులపై ఎలాంటి ప్రేమ లేదని మంత్రి జూపల్లి కృష్ణారావు దుయ్యబట్టారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ కుర్చకుల దామోదర్ రెడ్డి, గద్వాల జడ్పీ చైర్మెన్ సరిత, జిల్లా ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి, వంశీకృష్ణ, రాజేష్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి మల్లు రవి, ఏఐసీసీ మెంబర్ సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### ఎంపీ ఎన్నికల తర్వాత..

# బీఆర్ఎస్ పార్టీ మిగలదు

- ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది
- మరోసారి మోడీ అధికారంలోకి రావొద్దు
- సీఎంలను జైలుకు పంపడం దుర్మార్గం
- కాంగ్రెస్‌పార్టీ అకౌంట్లను ఫ్రీజ్‌చేస్తున్నరు
- ఇరిగేషన్‌శాఖ మంత్రిఉత్తమ్‌కుమార్‌రెడ్డి కామెంట్స్

విశాల భారతి, స్టేట్‌బ్యూరో:



75 ఏండ్ల స్వాతంత్ర్యం అనంతరం ప్రధాని మోడీ హయాంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని.. మరోసారి మోడీ అధికారంలోకి వస్తే దేశం ఇంకా ప్రమాదంలో పడుతుందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. సీఎంలను జైలుకు పంపుతున్నారని, ప్రతిపక్షాలను దర్యాప్తు సంస్థలతో ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ అకౌంట్స్ ఫ్రీజ్ చేసి ఎన్నికల ప్రచార ప్రక్రియకు ఇబ్బంది కలిగిస్తున్నారన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ పోటీలోనే లేదని... వాళ్లకు సున్నా సీట్లంటూ వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభ ఎన్నికల అనంతరం బీఆర్ఎస్ పార్టీ మిగలదన్నారు. 13, 14 స్థానాల్లో కాంగ్రెస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఉనికికి ప్రమాదం వచ్చిందని కాంగ్రెస్‌పై అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మద్దతు ధరకు కొనుగోలు చేయకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. 24 గంటలు సప్లై, డిమాండ్ పెరిగినా విద్యుత్ కోతలు ఉండవన్నారు. కరువు బీఆర్ఎస్ హయాంలోనే మొదలైందన్నారు. జలాశయాల్లో నీళ్లు లేవని 2 జూలై 2023 నే గుర్తించారని.. పదేండ్లలో మీరు చేయనివి తాము 100 రోజుల్లో చేశామన్నారు. రాజకీయ ప్రత్యర్థులపై ఫోన్ టాపింగ్ అస్త్రం ఉపయోగించారని విమర్శించారు.

# అందరి ఫోన్లను ట్యాప్ చేశారు

విశాలభారతి,స్టేట్ బ్యూరో:



ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై వేగంగా విచారణ జరుగుతోందని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. అందరి ఫోన్లను ట్యాప్ చేశారని, ఈ వ్యవహారంలోని నిందితులందరూ బయటకు వస్తారని ఆయన స్పష్టం చేశారు. పెద్దపల్లిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడారు. కాంగ్రెస్ వచ్చి, కరువు తెచ్చిందంటూ బీఆర్ఎస్ పార్టీ దుష్ప్రచారం చేస్తోందని మంత్రి శ్రీధర్ బాబు దుయ్యబట్టారు. బీఆర్ఎస్ పార్టీ, కరువు పేరుతో రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తోందని ఆయన మండిపడ్డారు. రాష్ట్రంలో త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 14 సీట్లు గెలిచే అవకాశం ఉందని, కాంగ్రెస్‌కు ఎక్కువ సీట్లు వస్తాయనే, బీఆర్ఎస్ ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తోందన్నారు.

వర్షాభావ పరిస్థితులపై కేటీఆర్ ఏమాత్రం అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని శ్రీధర్‌బాబు వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వ హయాంలో వర్షాలు పడకపోతే, ఇప్పుడు సాగునీటి సమస్య ఉత్పన్నమైందన్నారు. విజ్ఞతతో వ్యవహరించాలని, ప్రకృతి వైపరిత్యాలకు ఎవరూ ఏమీ చేయలేరని మంత్రి పేర్కొన్నారు. ప్రజల డబ్బును ప్రజలకే ఖర్చు చేస్తున్నట్లు మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. రాష్ట్ర నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు.

మిషన్ భగీరథ తప్పుడు పథకమని శ్రీధర్ బాబు పేర్కొన్నారు. బీఆర్ఎస్ కంటే ముందుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఊరూరికి మంచినీటి సరఫరా చేసినట్లు పేర్కొన్నారు. బీఆర్ఎస్ వచ్చాక, అప్పటి వ్యవస్థను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. మంచినీటి సరఫరా చేస్తామని రూ.45 వేల కోట్లు ఖర్చు పెట్టారని దుయ్యబట్టారు. రూ.45 వేల కోట్లు ఖర్చు పెట్టినా, నీరు ఇవ్వలేకపోయారని పేర్కొన్నారు. ప్రజలందరికీ మంచినీటి సదుపాయం కల్పిస్తామని శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు.

"కాంగ్రెస్ వచ్చి, కరవు తెచ్చిందంటూ బీఆర్ఎస్ పార్టీ దుష్ప్రచారం చేస్తోంది. పార్లమెంట్ ఎన్నికల వేళ ఓట్లు సంపాదించుకోవాలనే ప్రయత్నం చేస్తోంది. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో వర్షాలు పడలేదు. రిజర్వాయర్లలో నీటిమట్టాలు పడిపోయాయి. ప్రకృతి పరంగా చోటుచేసుకున్న దానికి ఎవరూ ఏమీ చేయలేరు. కానీ మాకు ఆ విజ్ఞత ఉంది. రాష్ట్రనీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నామని అన్నారు.

# ఎన్నికల నిర్వహణకు పకడ్బందీగా చర్యలు

- సీఈసీతో ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి
- తెలంగాణ బార్డర్లకు156 చెక్ పోస్టులతో చెకింగ్
- ఇప్పటి వరకు రూ. 69.66 కోట్లు స్వాధీనం

విశాల భారతి, స్టేట్‌బ్యూరో:



రాష్ట్రంలో శాంతియుతంగా, పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు అన్ని చర్యలు చేపట్టామని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వెల్లడించారు. లోక్ సభ ఎన్నికల నిర్వహణపై భారత ప్రధాన ఎన్నికల అధికారి రాజీవ్ కుమార్, కేంద్ర ఎన్నికల కమీషనర్లు జ్ఞానేశ్వర్ కుమార్, డా. సుఖ్ బీర్ సింగ్ బుధవారం స్పెషల్‌మీటింగ్ నిర్వహించారు. ఇందులో అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు, కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రివ్యూ చేశారు. సెక్రటేరియట్‌నుంచి సీఎస్‌శాంతికుమారి, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, డీజీపీ రవి గుప్తా, ఇతర ఉన్నతాధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. రాష్ట్రంలో శాంతియుతంగా, పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వివరించారు. రాష్ట్రంలో మొత్తం మీద శాంతి భద్రతల పరిస్థితి పూర్తిగా అదుపులో ఉందని, ప్రశాంతంగా ఉందని తెలిపారు. రాష్ట్రంలో వామపక్ష తీవ్రవాద జిల్లాలైన భద్రాద్రి కొత్తగూడెం, భూపాల పల్లి, ములుగు జిల్లాలపై, పొరుగు రాష్ట్రమైన ఛత్తీస్ గఢ్‌తో సమన్వయంతో స్పెషల్‌ఫోకస్ పెట్టినట్లు పేర్కొన్నారు. తెలంగాణకు 860 కిలోమీటర్ల నాలుగు రాష్ట్రాల సరిహద్దు ఉందని, 154 చెక్ పోస్టులు ఏర్పాటు చేశామన్నారు. పోలీసు, ఎక్సైజ్, కమర్షియల్ టాక్స్, రవాణా శాఖలు సరిహద్దు రాష్ట్రాలతో కోఆర్డినేషన్ సమావేశాలను నిర్వహించాయని వివరించారు. ఇప్పటివరకు రూ. 69 .66 కోట్లను స్వాధీనం చేసుకున్నామని, వీటిలో రూ. 27 .38 నగదు, 10 కోట్ల విలువైన లిక్కర్, రూ. 16 .14 విలువైన డ్రగ్స్, నార్కోటిక్స్ స్వాధీన పర్చుకోగా, రూ. 7 .49 కోట్ల విలువైన మెటల్స్ సీజ్ చేసినట్లు తెలిపారు. రాష్ట్రానికి 60 కంపెనీల కేంద్ర పారా మిలటరీ బలగాలు వచ్చాయని, మరో 100 కంపెనీల బలగాలు త్వరలోనే రానున్నాయని వివరించారు. మార్చి 16వ తేదీ నుంచి ఇప్పటి వరకు 6022 మందిపై బైండ్ ఓవర్ కేసులు నమోదు చేశామని తెలిపారు.

విశాలభారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్
vishalabharathi Telugu Daily


# తాగునీటి కొరత కట్టడికి కసరత్తు

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**

గండిపేట్, కోకాపేట్, పుప్పాలగూడ తదితర ప్రాంతాల్లో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా కొత్తగా మోడ్రన్‌టెక్నాలజీతో వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రాంతాల్లోని ప్రజలకు నీటి ఊరట కలిగించేలా ఈ చర్యలు చేపట్టనుంది. హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ రిజర్వాయర్ల నుంచి అదనంగా సరఫరా చేసే నీటిని శుద్ధి చేయడానికి గండిపేట్ కాండూడ్ మీద ఈ వర్టికల్ వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్లను నిర్మిస్తారు. బుధవారం గండిపేట్ కాండూడ్ మీద గండిపేట్, కోకాపేట్, పుప్పాలగూడ ప్రాంతాల్లో 3 ఎంఎల్డీల సామర్థ్యం కలిగిన 3 అత్యాధునిక వర్టికల్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్లను నిర్మించడానికి అనువైన స్థలాన్ని ఎండీ సుదర్శన్ రెడ్డి పరిశీలించారు. ఓఆర్ఆర్ పరిధిలో భూగర్భ జలాలు అడుగంటిపోవడం వల్లే జలమండలి ట్యాంకర్లకు డిమాండ్ ఏర్పడిందన్నారు. గండిపేట్, కోకాపేట్, పుప్పాలగూడ సమీప ప్రాంతాల్లో అడిషనల్‌గా 9 ఎంఎల్డీల తాగునీటిని సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఈ ప్రాంతాల్లో వాటర్ ట్యాంకర్లను రోజూ 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా ఫిల్లింగ్ స్టేషన్లు ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు.






### హైదరాబాద్ ప్రజలకు సరిపడా తాగునీరు

హైదరాబాద్ మహా నగరంలో తాగునీటి సరఫరాకు కొరత లేదని జలమండలి పునరుద్ఘాటిస్తోంది. ప్రస్తుతం నగరానికి నాగార్జున సాగర్, ఎల్లంపల్లి, మంజీరా, సింగూరు నుంచి నీరు సరఫరా జరుగుతోంది. ఇవే కాకుండా జంట జలాశయాలైన హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ నుంచి కూడా నీరు సరఫరా చేస్తున్నారు.

### జలాశయం పేరు, సరఫరా చేస్తున్న నీరు (ఎంఎల్డీలలో),

ఉస్మాన్ సాగర్ - 91.00
హిమాయత్ సాగర్ - 12.32
సింగూరు, మంజీరా - 460.00
కృష్ణా ఫేజ్ 1, 2, 3 - 1254.33
గోదావరి ఫేజ్ 1 - 741.45
మొత్తం - 2,559.00

### నీటి సరఫరా ఇలా..

ఇందులో నుంచి జీహెచ్ఎంసీ ప్రాంతానికి 1082.62 ఎంఎల్డీ, జీహెచ్ఎంసీ అవతల ప్రాంతాలకు 1049.58 ఎంఎల్డీలు, ఓఆర్ఆర్ వరకు ఉన్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, గ్రామపంచాయతీలు, గేటెడ్ కమ్యూనిటీలు, కాలనీలకు 277.21 ఎంఎల్డీలు, మిషన్ భగీరథ కోసం 149.47 ఎంఎల్డీల నీరు సరఫరా చేస్తున్నారు. హైదరాబాద్ సమీపంలో ఉన్న ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాల్లో సమృద్ధిగా నీటి లభ్యత ఉంది. పైన పేర్కొన్న జలాశయాల నుంచి ప్రస్తుతం మొత్తం 2409.53 ఎంఎల్డీల నీరు సరఫరా జరుగుతోంది. గతేడాది ఇదే రోజు 2270 ఎంఎల్డీల నీరు సరఫరా చేశారు. అంటే ఈ ఏడాది అదనంగా 139.53 ఎంఎల్డీల నీరు సరఫరా చేస్తున్నారు.

### నాగార్జున సాగర్..

నాగార్జున సాగర్ లో ఈ రోజు (03.04.204) వరకు 136.47 టీఎంసీల నీరు ఉంది. 131.66 టీఎంసీల వరకు డెడ్ స్టోరేజీ లభ్యత ఉంది. డెట్ స్టోరేజీ ఉన్నా.. 4.81 టీఎంసీల నీరు వాడుకోవచ్చు. హైదరాబాద్ తాగునీటి అవసరాల కోసం 4 నెలలకుగానూ 5.60 టీఎంసీల నీరు అవసరం.

### ఎల్లంపల్లి రిజర్వాయర్..

ఎల్లంపల్లి రిజర్వాయర్ లో నేడు (03.04.204) 7.71 టీఎంసీల నీరుంది. 3.31 టీఎంసీల వరకు డెడ్ స్టోరేజీ లభ్యత ఉంది. డెట్ స్టోరేజీ ఉన్నా.. 4.40 టీఎంసీల నీరు వాడుకోవచ్చు. హైదరాబాద్ తాగునీటి అవసరాల కోసం 4 నెలలకు గానూ 3.33 టీఎంసీల నీరు అవసరం.

### ఎమర్జెన్సీ పంపింగ్ కు ఏర్పాట్లు..

ప్రస్తుతం పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ఎమర్జెన్సీ పంపింగ్ కు జలమండలి ఇప్పటికే ఏర్పాట్లు చేసింది. నాగార్జున సాగర్ నుంచి ఈ నెల 15 నుంచి.. ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి మే 1 నుంచి ఎమర్జెన్సీ పంపింగ్ చేయనుంది.

### ట్యాంకర్ సరఫరా..

ట్యాంకర్ డిమాండ్ ఏర్పడటానికి గల కారణాలు తెలుసుకోవడానికి జలమండలి సర్వే నిర్వహించింది. ఈ సర్వేలో హైదరాబాద్ లో భూగర్భ జలాలు అడుగంటిపోవడమే కారణమని తేలింది. అలాగే భూగర్భ జలాల శాఖ కూడాఇదే విషయాన్ని వెల్లడించింది. ట్యాంకర్ బుక్ చేసే వినియోగదారులకు నీరు సరఫరా చేసేందుకు జలమండలి సిబ్బంది రాత్రింబగళ్లు పని చేస్తున్నారు. ట్యాంకర్ డిమాండ్ నగరమంతా కాదు కానీ.. పశ్చిమ ప్రాంతాలైన మణికొండ, గచ్చిబౌలి, కొండాపూర్, మాదాపూర్, కూకట్ పల్లి, జూబ్లీ హిల్స్, బంజారాహిల్స్ లోనే అధికంగా ఏర్పడింది. ఇక ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా విషయానికి వస్తే.. ప్రస్తుతం 644 ట్యాంకర్లు సేవలు అందిస్తున్నాయి. నిన్న ఒక్కరోజు 6593 ట్రిప్పుల నీరు సరఫరా చేశారు.

### సవాళ్లు అధిగమించి..

తెలంగాణ ప్రభుత్వం నిర్మిస్తున్న మిషన్ భగీరథ పైప్ లైన్ నిర్మాణం పూర్తి కాలేదు కాబట్టి.. గోదావరి డ్రింకింగ్ వాటర్ సప్లై పథకంలో నుంచి నీరు సరఫరా చేస్తున్నారు. ఈ రోజు కూడా మిషన్ భగీరథ పరిధిలోని ప్రాంతాలైన గజ్వేల్, ఆలేరు, భువనగిరి, మేడ్చల్ ప్రాంతాలకు 149.47 ఎంఎల్డీల నీరు సరఫరా చేశారు.గతేడాది జంట జలాశయాల నుంచి నీరు వాడుకునేందుకు అనుమతి లేకపోవడం. దీని వల్ల 4 ఎంజీడీల నీరు మాత్రమే వాడుకున్నారు. ప్రస్తుతం ఈ జలాశయాల నుంచి 24 ఎంజీడీల నీరు సరఫరా చేశారు. మే నెలలో 40 ఎంజీడీల నీరు వాడుకునేందుకు జలమండలి ప్లాన్ చేస్తోంది.

### సుంకిశాల ప్రాజెక్టు..

సుంకిశాల ప్రాజెక్టు నిర్మాణం ప్రస్తుతం వేగంగా జరుగుతోంది. త్వరలోనే పనులు పూర్తి చేసి ఈ ఏడాది డిసెంబర్ నాటికి అందుబాటులోకి తీసుకు వస్తారు. జలమండలి పరిధిలోని సుదూర ప్రాంతాల్లో ఉన్న అన్ని రిజర్వాయర్ల నుంచి ఎంతో వ్యయప్రయాసల కోర్చి హైదరాబాద్ మహానగరానికి పైపు లైన్ల ద్వారా తాగునీరు సరఫరా చేస్తోంది. అంతేకాకుండా.. అవసరమైన ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా కూడా తాగునీరందిస్తోంది.



## పోయిన సెల్ ఫోన్లను గుర్తించిన సీఈఐఆర్ పోర్టల్..

- **సెల్ ఫోన్ లు పోయిన 20 మందికి అందించిన పోలీసులు..**

**కుషాయిగూడ, విశాలభారతి:** పడిపోయిన, చోరీకి గురైన సుమారు 20 సెల్ ఫోన్ లను ట్రాక్ చేసి బాధితులకు కుషాయిగూడ పోలీసులు అందించారు. గత కొద్ది రోజుల క్రితం కుషాయిగూడ పీఎస్ పరిధిలోని పలు ఏరియాల్లో నివసించె వారు తమ సెల్ ఫోన్ లు పడిపోయాయని కొందరు, చోరీలకు గురయ్యాయని కొందరు పోలిస్టేషన్ లో కంప్లైంట్ లు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సెల్ ఫోన్ల ఐఎంఈఐ నెంబర్ లు తీసుకుని సెల్ ఫోన్ లను ట్రాక్ చేసేందుకు కొత్తగా వచ్చిన సీఈఐఆర్ పోర్టల్ ద్వార ట్రాకింగ్ మొదలు పెట్టారు. అలా ట్రాక్ చేయగా గుర్తించిన సెల్ ఫోన్ లను బుధవారం సుమారు 4 లక్షలు విలువ చేసే 20 సెల్ ఫోన్ లను బాధితులకు అందించారు పోలీసులు. పోయిన సెల్ ఫోన్ దొరుకుతుందో లేదో అనుకున్న వారికి వాటిని అందించడంతొ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పల్సర్ బైక్ పై వచ్చి.. చైన్ లాక్కొని పరార్..

- **2 తులాల పుస్తెల తాడు స్నాచింగ్.**
- **కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న కుషాయిగూడ పోలీసులు..**

**కుషాయిగూడ, విశాలభారతి**: పల్సర్ బైక్ పై వచ్చి ఓ మహిళ మెడలోని గోల్డ్ చైన్ లాక్కుపోయిన ఘటన కుషాయిగూడ పోలిస్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కుషాయిగూడ, నాగార్జున నగర్, శ్రీ లక్ష్మీనగర్ కాలనీలో నివసించె రూప (19) అనే మహిళ టైలర్ షాప్ నడుపుతుంటుంది. అయితే బుధవారం మధ్యాహ్నం సమయంలో కుట్టు మిషన్ సామానులు తీసుకురాడానికి షాపుకు వెళుతుండగా గుర్తు తెలియని ఓ వ్యక్తి పల్సర్ బైక్ పై వచ్చి రూప మెడలోని 2 తులాల పుస్తెల తాడును లాక్కొని పారిపోయాడు. వెంటనే స్థానికుల సహాయంతో పోలీసులకు సమాచారం అందించింది రూప. ఘటనా స్థలానికి



చేరుకున్న కుషాయిగూడ పోలీసులు బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, ఆయా ఏరియాలో ఉన్న సీసీ ఫుటేజ్ లను పరిశీలిస్తూ దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.





## ఫెన్సింగ్ రాతి కడీలు తొలగించిన
# వారిపై కేసు నమోదు

**జహీరాబాద్, విశాలభారతి:**సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం గోవింధ్ పూర్ గ్రామంలో పీపుల్ ప్రోగ్రెసివ్ ట్రస్ట్ వారు సర్వేనెంబర్ 112 గోవింధ్ పూర్ గ్రామ శివారులో 219 ఏకరాల భూమిలోకి అక్రమంగా ప్రవేశించి ఫెన్సింగ్ రాతి కడీలు తొలగించిన ఐదుమంది సభ్యులపై కేసు నమోదు చేసినట్టు చిరాగ్ పల్లీ ఎస్ఐ నరేష్ తెలిపారు. వారు తెలిపిన కథనం ప్రకారం.... జహీరాబాద్ మండలం గోవింధ్ పూర్ గ్రామంలో పీపుల్ ప్రోగ్రెసివ్ ట్రస్ట్ వారు సర్వేనెంబర్ 112 గోవింధ్ పూర్ గ్రామ శివారులో 219 ఏకరాల భూమిని పీపుల్ ప్రోగ్రెసివ్ ట్రస్ట్ వారు సర్వేనెంబర్ 112 గోవింధ్ పూర్ గ్రామ శివారులో 219 ఏకరాల భూమిని 2019 లో ట్రస్ట్ పేరున కొనుగోలు చేశారు. ఈ భూమి పొజిషన్ కోసం ఆర్డీవో కు దరఖాస్తు చేసుకున్నారు. సర్వేయర్ జహీరాబాద్ మండలం గోవింధ్ పూర్ గ్రామంలో పీపుల్ ప్రోగ్రెసివ్ ట్రస్ట్ వారు సర్వేనెంబర్ 112 గోవింధ్ పూర్ గ్రామ శివారులో 219 ఏకరాల భూమిని చుట్టు పక్కల భూములు గలవారికి ముందస్తుగా నోటీసులు ఇచ్చి సర్వే నిర్వహించి హద్దులు పంచనామాచేసి కొలతలతో గల చిత్రపటాన్ని ఇచ్చినారు. దాని ప్రకారం పీపుల్ ప్రోగ్రెసివ్ ట్రస్ట్ వారు వారీ హద్దుల మేరకు కడిలు పాతి ఫెన్సింగ్ వేశారు. తరువాత కమల్ కిషోర్ అతని అనుచరులు రవి పల్లోడే, ప్రేమ్ సింగ్, ఫుల్ సింగ్, రతన్ సరడ వీరందరూ కలిసి నెంబర్ ప్లేట్ లేని జెసిబి సహాయంతో పీపుల్ ప్రోగ్రెసివ్ ట్రస్ట్ భూమిలో అక్రమంగా ప్రవేశించి 16 ఎకరాల భూమి మాకు వస్తుంది అని ఆదివారం రోజున ఉదయం 11:00 లకి మేము పాతిన కడిలను ఫెన్సింగ్ ను ద్వసం చేసి 240 కడిలను ద్వసం చేసినారు. వాటి విలువ సుమారుగా 5 లక్షల వరకు ఉంటుంది. అట్టి సమయంలో మా మా ట్రస్ట్ సభ్యులైన గంగారాం శివారెడ్డి అడ్డం వెళ్లగా దుర్భాషలాడుతూ చంపేస్తామని బెదిరించారని బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినామని చిరాగ్ పల్లీ ఎస్ఐ నరేష్ తెలిపారు.

## మంత్రి కొండా సురేఖకు
# లీగల్ నోటీసులు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

మంత్రి కొండా సురేఖతో పాటు మరో ఇద్దరు కాంగ్రెస్ నేతలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరువునష్టం దావా నోటీసులు పంపించారు. తన ప్రతిష్ఠకు భంగం కలిగించే విధంగా నిరాధారమైన వ్యాఖ్యలు చేశారని, బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని కేటీఆర్ ఇప్పటికే డిమాండ్ చేశారు. లేకపోతే న్యాయపరమైన చర్యలకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో తనపై తప్పుడు ఆరోపణలు చేశారని పేర్కొంటూ మంత్రి కొండా సురేఖతో పాటు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, సిరిసిల్ల కాంగ్రెస్ నేత కేకే మహేందర్ రెడ్డికి కేటీఆర్ నోటీసులు పంపించారు.

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాలతోనే తమ ఫోన్లను ట్యాపింగ్ చేశారంటూ ఓ ఇంగ్లిష్ న్యూస్ పేపర్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మంత్రి కొండా సురేఖ ఆరోపణలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ వార్తలపై స్పందించిన కేటీఆర్.. కాంగ్రెస్ నేతలు, మంత్రిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అవసరమైతే కోర్టుకు వెళ్తానంటూ హెచ్చరించారు. 'నిరాధారమైన, మతిలేని ఆరోపణలు చేసిన కాంగ్రెస్ నేతలు, మంత్రి కొండా సురేఖ తక్షణమే క్షమాపణ చెప్పాలి. లేనిపక్షంలో లీగల్ నోటీసులు.. పరువు నష్టం దావాలు ఎదుర్కోవాల్సి ఉంటుంది' అని మంగళవారం (ఏప్రిల్ 2) మీడియా సమావేశంలో మాట్లాడుతూ కేటీఆర్ హెచ్చరించారు. హెచ్చరించినట్టే నేడు లీగల్ నోటీసులు పంపించారు. వాస్తవాలను సరి చూసుకోకుండా.. ఇలాంటి వార్తలను ప్రచురించే మీడియా సంస్థలకు కూడా లీగల్ నోటీసులు పంపిస్తామని కేటీఆర్ వార్నింగ్ ఇచ్చారు. ఫోన్ ట్యాపింగ్ కేసు తెలంగాణలో దుమారం రేపుతోంది. ఈ కేసులో తవ్వే కొద్దే సంచలనాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ కేసులో ఇప్పటికే ఎస్ఐబీ డీఎస్పీ ప్రణీత్ రావు, మరో ఇద్దరు పోలీసు ఉన్నతాధికారులు భుజంగరావు, తిరుపతన్నను అరెస్ట్ చేశారు. ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ టి. ప్రభాకర్‌రావు ఏ1 నిందితుడిగా చేర్చారు. డీఎస్పీ ప్రణీత్ రావును మరోసారి కస్టడీకి కోరుతూ అధికారులు పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసుంలో మరింత మంది అధికారులను అరెస్టు చేసేందుకు రంగం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది.

## హామీలు అమలు కావాలంటే
# బీఆర్ఎస్ గెలవాలి

- **హామీలపై కాంగ్రెస్ బహిరంగ చర్చకు సిద్ధమా ?**
- **మహిళలను ప్రభుత్వం మోసం చేసింది**
- **ప్రతి మహిళకు రూ.10,000 బాకీ**
- **సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు**

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు కావాలంటే లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలవాలని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఇచ్చిన హామీలపై కాంగ్రెస్ పార్టీ బహిరంగ చర్చకు సిద్ధమా? అని సవాల్ చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... మహిళలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ప్రతి మహిళకు నెలకు రూ.2500 ఇస్తామని హామీ ఇచ్చిందని... కానీ దానిని అమలు చేయడం లేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు అవుతోందని... అంటే ఒక్కో మహిళకు రూ.10,000 అధికార పార్టీ బాకీ పడిందన్నారు. క్వింటాల్ వడ్లు రూ. 2500కి కొనుగోలు చేస్తేనే కాంగ్రెస్ పార్టీకి ఓటు అడిగే హక్కు ఉంటుందన్నారు. హామీలు అమలు చేస్తే కాంగ్రెస్ పార్టీకి... లేదంటే బీఆర్ఎస్‌కు ఓటు వేయాలన్నారు. బీజేపీ పదేళ్ల కాలంలో అన్ని వర్గాలు దగాపడ్డాయని విమర్శించారు. జాతీయ పార్టీలు గెలిస్తే ఢిల్లీకి గులాంగిరి చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలంటే ప్రశ్నించే గొంతుకను గెలిపించాలని కోరారు.

వృద్ధులకు 4,000 రూపాయలు ఇస్తామని కాంగ్రెస్ చెప్పి అది కూడా నెరవేర్చలేదన్నారు. అధికారంలోకి వచ్చిన మరుక్షణమే రైతు బంధు ఇస్తామని, ఇప్పటి వరకు ఇవ్వలేదని దుయ్యబట్టారు. రైతు బంధు




వచ్చిన వారు కాంగ్రెస్కు, రానివారు బీఆర్ఎస్కు ఓటు వేయాలని సూచించారు. గులాబీ పార్టీ పార్లమెంట్ ఎన్నికల్లో గెలవాలని, ప్రశ్నించే గొంతుకకు ప్రజలు అవకాశం ఇవ్వాలని కోరారు. 13 లక్షల మంది ఆడపిల్లల పెళ్లిళ్లకు ఆర్థిక సాయం కేసీఆర్ ఇచ్చారని గుర్తు చేసిన ఆయన, కాంగ్రెస్ పార్టీ తులం బంగారం ప్రకటన నెరవేర్చలేదన్నారు. నిరుద్యోగులకు రూ.4,000 ఇస్తానన్నారని, ప్రియాంక గాంధీ భువనగిరిలోనే నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తా అని ప్రకటించిన మాటను గుర్తు చేశారు.



ఘాట్ కేసరి లో రాయపర్తి మండలానికి చెందిన సాయిలు రెండవ కుమార్తె స్వర్ణలత పెళ్లికూతురు వేడుకల్లో పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సి రెడ్డి పాల్గొని నూతన వదువును ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు మండల అధ్యక్షులు సుంచు సంతోష్, తదితరులు, ఉన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న కార్యకర్తలను పరామర్శించిన ఝాన్సి రాజేందర్ రెడ్డి



**పాలకుర్తి,విశాలభారతి:**

తొర్రురు పట్టణంలోని ప్రముఖ వ్యాపారవేత్త మాశెట్టి రమేష్ ,పెద్దవంగర మండలం రెడ్డికుంటా తండాకి చెందిన కాంగ్రెస్ నాయకులు బానోత్ శంకర్ ,బానోత్ బుచ్చిరాము లు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని బుధవారం పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి ఆరోగ్యం పట్ల జాగర్తగా ఉండాలని పలు సూచనలు చేశారు. పార్టీ కార్యకర్తలకు ఆరోగ్యపరంగా అండగా ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మండల పార్టీ ముఖ్యనాయకులు, పార్టీ ముఖ్య నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య
# త్యాగం చిరస్మరణీయం



- **ఎమ్మెల్యే బిర్లా ఐలయ్య, పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి**
- **కడివెండి దొడ్డి కొమురయ్య సినిమా ప్రారంభం**

**పాలకుర్తి,విశాలభారతి:**

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య పోరాట ,జీవిత చరిత్ర ఆధారంగా ఇండియన్ ఫీపుల్స్ ఫిలిం బ్యానర్ సినిమా తెరకెక్కుతోంది. బుధవారం దేవురుప్పల మండలం, కడవెండి గ్రామంలో తెలంగాణ సాయుధ పోరటయోధుడు దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా సినిమా షూటింగ్ ని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్లా ఐలయ్య పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి క్లాప్ కొట్టి ప్రారంభించారు. అంతకు ముందు దొడ్డి కొమురయ్య జయంతిని పురస్కరించుకుని వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్లా ఐలయ్య పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో రజాకార్ల జరిపించిన కాల్పుల్లో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని అన్నారు. ఆయన మరణంతో ఉద్యమం మరింత ఉధృతం సాగిందని పేర్కొన్నారు. స్వయం పాలనకై కొమురయ్య త్యాగం చిరస్మరణీయమని పేర్కొన్నారు. తెలంగాణ పోరాట యోధుడుపై సినిమా తీయడం శుభపరిణామం అన్నారు. భవిషత్ లో మరిన్ని తెలంగాణ పోరాట యోధులపై రావాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్యనాయకులు, చిత్ర యూనిట్ సభ్యులు, కళాకారులు, గ్రామ పెద్దలు, తదితరులు, పాల్గొన్నారు.




# పాపాలను కడతేర్చి మహా పుణ్యక్షేత్రం

## శతాబ్ధాల చరిత్ర కలిగిన కదిలి పాపహరేశ్వరాలయం

**విశాలభారతి:**

శతాబ్ధాల చరిత్ర ఈ ఆలయం సొంతం. పాపాలను కడతేర్చి మోక్షం కల్పించే మహా పుణ్య క్షేత్రం కదిలి పాపహరేశ్వరాలయం పరుశరాముడికే పాపవిమోచనం కలిగించింది. ఎంతో విశిష్టత కలిగిన ఈ ఆలయం నిర్మల్ జిల్లా కేంద్రానికి 18 కిలో మీటర్ల దూరంలో కొలువై ఉంది. 400 ఏళ్ల చరిత్ర గల ఈ కదిలి ఆలయానికి ప్రత్యేక చరిత్ర ఉంది. ఆనాడు పరుశురాముడు తండ్రి ఆజ్ఞ మేరకు తల్లిని సంహరించగా ఆ పాపవిముక్తి కోసం పరుశురాముడు కదిలిలో శివలింగాన్ని ప్రతిష్ఠించి పాపవిమోచనం పొందినట్లు చరిత్ర చెబుతోంది. పరశురాముడు పాపవిముక్తి పొందడంతో ఈ ప్రాంతం కదిలి పాపహరేశ్వరాలయంగా ప్రసిద్ధి చెందింది. అయితే ఈ ఆలయం ముఖ ద్వారా పడమర దిశగా ఉండటం మరో విశేషం. ఆలయాన్ని కొందరు దుండగులు ధ్వంసం చేయడానికి వచ్చిన సమయంలో పెద్ద శబ్దంతో ఆలయ ముఖద్వారం పడమర దిశగా మారినట్లు భక్తులు చెబుతుంటారు.

### ఇక్కడ ప్రతిరోజు నిత్యాన్నదానమే..

ఈ ఆలయ సమీపంలో ఋషి గుండంతో పాటు 18 రకాల చెట్లతో కూడిన వటవృక్షం ఉంది. ఆలయానికి వచ్చే భక్తులు ఈ ఋషిగుండంలో స్నానాలు ఆచరించి వటవృక్షం చుట్టు ప్రదక్షిణలు చేసి స్వామివారిని దర్శించుకుంటారు. ఈ ఆలయంలో ప్రతీ సోమవారం రోజున విశేష పూజలు జరుగుతుంటాయి. ముఖ్యంగా శ్రాపణమాసంలో ప్రతీ శని, సోమవారాల్లో స్వామివారికి అభిషేకార్చనలతో వాటు అన్నపూజలు నిర్వహిస్తుంటారు. ఈ ఆలయ వెనుక భాగంలో అన్నపూర్ణమాత కొలువుదీరడం ఈ ఆలయానికి మరో ప్రత్యేకత. అన్నపూర్ణమాత కొలువైనందున ఇక్కడ నిత్యాన్నదానం కొనసాగుతుంది. సంవత్సరంలో 365 రోజుల పాటు నిత్యాన్నదానం కొనసాగుతుంటుంది. ఈ ఆలయంలో దోషనివారణ పూజలు సైతం విశేషంగా కొనసాగుతుంటాయి.



# ఎమోషనల్ ఫీలింగ్స్‌కు కడ్లింగ్ హగ్

## ప్రేమ, ఆప్యాయతను అద్భుతమైన మార్గం ● కౌగిలింతలతో అనేక రకాల ప్రయోజనాలు

**విశాలభారతి:**

కౌగిలింతల్లో అనేక రకాలు ఉంటాయి. వాటిలో ఒకటి కడ్లింగ్. మామూలుగా ఎక్కువ సమయం హగ్ చేసుకోవడాన్ని కడ్లింగ్ అంటారు. హగ్ నిల్చొని ఇస్తారు, కానీ కడ్లింగ్ అంటే బెడ్‌పై పడుకొని ప్రియమైన వారిని హత్తుకోవడం. ఈ రకం ఆలింగనం ద్వారా ప్రియమైన వారికి రొమాంటిక్, ఎమోషనల్ ఫీలింగ్స్‌ను మరింత ఇంటెన్స్‌గా తెలియజేయవచ్చు. ఈ కౌగిలింతలు ప్రేమ, ఆప్యాయతను వ్యక్తపరిచే ఒక అద్భుతమైన మార్గం. ఇవి మనకు ఎంతో ఆనందాన్ని, ఓదార్పునిస్తాయి. అయితే, కౌగిలింతలు రొమాంటిక్ పార్ట్‌నర్స్‌కు మాత్రమే ఇవ్వాలనే రూల్ ఏమీ లేదు. స్నేహితులు, కుటుంబ సభ్యులు, పెంపుడు జంతువులను కౌగిలించుకోవడం ద్వారా అనేక ప్రయోజనాలను పొందవచ్చు. దీని బెనిఫిట్స్ తెలుసుకుందాం.

### ఒత్తిడి దూరం

కడ్లింగ్ లేదా కౌగిలింత స్ట్రెస్‌ను దూరం చేస్తుంది. ఒత్తిడిగా ఉంటే, ఒక్క కౌగిలింతతో దాని నుంచి ఉపశమనం పొందవచ్చు. ఎవరినైనా హత్తుకున్నప్పుడు, మెదడు "లవ్ హార్మోన్" అని పిలిచే ఆక్సిటోసిన్‌ను విడుదల చేస్తుంది. ఈ హార్మోన్ ఒత్తిడిని తగ్గిస్తుంది, మంచి భావన కలిగిస్తుంది. కౌగిలింతలు ఆక్సిటోసిన్ విడుదలను ప్రేరేపిస్తాయి, ఇది ఒత్తిడి హార్మోన్ అయిన కార్టిసాల్ స్థాయిలను తగ్గిస్తుంది. ఇవి రక్తపోటును, గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి.

### గుండె హుషారు

క్లిడ్లింగ్ కౌగిలింతలు మనసుకు మాత్రమే కాదు, శరీరానికి కూడా మంచివి. ఎవరినైనా హత్తుకున్నప్పుడు, హృదయంపై అది సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. కౌగిలింతలు కార్టిసాల్ (ఒత్తిడి హార్మోన్) స్థాయిలను తగ్గిస్తాయి, ఇది గుండెపై ఒత్తిడిని తగ్గిస్తుంది. అలానే ఆక్సిటోసిన్ విడుదలను ప్రోత్సహిస్తాయి, ఇది రక్తపోటును తగ్గించడంలో సహాయపడుతుంది.

### బంధం బలోపేతం

కౌగిలింతలు కేవలం ఒక శారీరక చర్య మాత్రమే కాదు, అవి భావోద్వేగ బంధాలను పెంపొందించే ఒక అద్భుతమైన మార్గం. రొమాంటిక్ పార్ట్‌నర్ లేదా స్నేహితుని కౌగిలించుకున్నప్పుడు, శారీరక సాన్నిహిత్యం, నమ్మకం, ఆప్యాయత భావాలు పెరుగుతాయి.



### నిద్ర నాణ్యత

ఎవరినైనా హత్తుకుని నిద్రపోతే మనసుకు ఎంతో ప్రశాంతత లభిస్తుంది, భద్రతా భావన కలుగుతుంది. ఫలితంగా స్లీప్ క్వాలిటీ ఇంప్రూవ్ అవుతుంది. కౌగిలింతలు ఒత్తిడి హార్మోన్ అయిన కార్టిసాల్ స్థాయిలను తగ్గిస్తాయి, ఈ హార్మోన్ నిద్రలేమికి కారణమవుతుంది. ఈ కడుల్స్ నిద్రను ప్రేరేపించే హార్మోన్ అయిన మెలటోనిన్ విడుదలను ప్రోత్సహిస్తాయి, ఇవి శరీర ఉష్ణోగ్రతను తగ్గించి నిద్రకు అనుకూలమైన పరిస్థితులను సృష్టిస్తుంది.

### లైంగిక సాన్నిహిత్యం

ప్రేమలో మళ్లీ కొత్త ఎనర్జీ తీసుకురావాలి అనుకుంటే, కడ్లింగ్ హగ్ ఇస్తే సరిపోతుంది. ఈ ఆలింగనం భాగస్వామికి మధ్య కనెక్షన్, సాన్నిహిత్యం భావాన్ని పెంచుతుంది.

### హత్తుకుంటే జలుబు రాదా

క్రమం తప్పకుండా హత్తుకుంటే జలుబు, ఇతర వైరల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉండదు. ఒత్తిడిని తగ్గించడం, రోగనిరోధక శక్తిని పెంచడం ద్వారా కౌగిలింత మొత్తం ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది. కౌగిలింతలు శరీర ఉష్ణోగ్రతను పెంచుతాయి, ఇది వ్యాధికారక క్రిముల పెరుగుదలను అడ్డుకుంటుంది.

### నొప్పి ఉపశమనం

బాధలో ఉన్నప్పుడు, ప్రియమైన వారి హత్తుకునే శక్తి ఎంతో ఓదార్పునిస్తుంది. వారి స్పర్శ మనల్ని ప్రశాంతపరుస్తుంది, ఒంటరితనం నుంచి దూరం చేస్తుంది. మానసిక బాధ కూడా తగ్గుతుంది.

# నీలం మధును గెలిపించి సీఎం రేవంత్ కు గిఫ్ట్ ఇవ్వాలి

- మెదక్ పార్లమెంట్ ఇంచార్జీ మంత్రి కొండా సురేఖ
- ప్రజాధనాన్ని దోచుకున్న వారిని కాంగ్రెస్ వదిలిపెట్టదు
- 6 గ్యారంటీల అమలుతో ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణ

**పటాన్ చెరు, విశాలభారతి:**

మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధును అధిక మెజారిటీతో గెలిపించి సిఎం రేవంత్ రెడ్డికి కానుకగా ఇవ్వాలని రాష్ట్ర మంత్రి, మెదక్ పార్లమెంట్ ఇంచార్జీ కొండా సురేఖ పిలుపునిచ్చారు. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం చిట్కుల్ లో మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ను బలపరుస్తూ కాంగ్రెస్ శ్రేణులతో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ... మెదక్ పార్లమెంటు స్థానం ప్రత్యేకమైనదని, ఈ పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోనే మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు నియోజకవర్గాలు ఉన్నాయని చెప్పారు. ఇందుకు కాంగ్రెస్ పార్టీ సవాల్ గా తీసుకొని



ముందుకు వెళుతుందని పేర్కొన్నారు. ఇందు కోసం నియోజకవర్గ ఇంచార్జీలు, నాయకులు, కార్యకర్తలు అహర్నిశలు శ్రమించాల్సిన అవసరం ఉందని తెలిపారు. గత తొమ్మిదేళ్ల కాలంలో అవినీతి అక్రమాలు భారీ ఎత్తున జరిగాయని, అవి ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయని అన్నారు. ప్రస్తుతానికి బీఆర్ఎస్ పార్టీని లిక్కర్, ఫోన్ టాపింగ్ కేసులు వెంటాడుతున్నాయన్నారు. లిక్కర్ కేసులో కేసీఆర్ కూతురు శ్రీకృష్ణ జన్మస్థానానికి చేరుతుందని, ఇక ఫోన్ టైపింగ్ కేసులో తీగలాగితే డొంక కదిలిన చందంగా అనేక విషయాలు బయటకు బయటకు రావడం మీడియా కథనాల ద్వారా తెలుస్తోందన్నారు. ఈ ఫోన్ టాపింగ్ వ్యవహారంలో ఎంత పెద్దవారు ఉన్న వదిలిపెట్టే ప్రసక్తే లేదని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతానికి పొలం పాట పట్టిన మాజీ సీఎం కేసీఆర్, ఆనాడు కొండగట్టులో జరిగిన బస్సు ప్రమాద ఘటన స్థలానికి వెళ్లి పరామర్శించిన వారిలో కెసిఆర్ కానీ ఆ పార్టీ ఎమ్మెల్యేలు ఎంతమంది ఉన్నారో చెప్పాలని ప్రశ్నించారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో కనీసం ఒక మహిళకు కూడా క్యాబినెట్లో చోటు ఇవ్వలేదన్నారు. టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కేసీఆర్ కు ఓ బానిస, ఆయనకు ప్రజల్లో గుర్తింపు లేదన్నారు. బిజేపి అభ్యర్థి రఘునందన్ మాటల మనిషే గాని చేతల మనిషి కాదని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ఆదరణ పెరిగిందన్నారు. ముఖ్యంగా ఆరు గ్యారంటీల అమలుతో. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పై నమ్మకం వచ్చిందన్నారు. సమావేశంలో ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్, టీఎస్ఐఐసి చైర్మన్, కాంగ్రెస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి గారు, పటాన్ చెరు నియోజకవర్గ ఇన్చార్జి కాట శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కాట సుధా, నర్సాపూర్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, దుబ్బాక ఇంచార్జీ శ్రీనివాస్ రెడ్డి, గజ్వేల్ నర్సిరెడ్డి, మెదక్ రోహిత్, సిద్ధిపేట్ ఇంచార్జ్ పూజల హరికృష్ణ, డిసిసి ప్రెసిడెంట్ ఆంజనేయులు గౌడ్, మండల కాంగ్రెస్, పట్టణ నేతలు తదితరులు పాల్గొన్నారు.


# ఇఫ్తార్ విందులు నిర్వహించడం తల్లిదండ్రుల ఆశీర్వాదం

## TNGOs యూనియన్ ప్రెసిడెంట్ ముజీబ్

## ప్రజల ఆరోగ్యం,సంపద కోసం ప్రార్ధన

**హైదరాబాద్,విశాలభారతి:**

ఇఫ్తార్ విందులు నిర్వహించడం తల్లిదండ్రుల ఆశీర్వాదమని హైదరాబాద్ జిల్లా TNGOs యూనియన్ ప్రెసిడెంట్ Dr.S.M.హుస్సేనీ (ముజీబ్) పేర్కొన్నారు. బుధవారం ఆయన నాంపల్లి లోని గృహకల్ప కార్యాలయంలో దావత్ఎఇఫ్తార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు, యూనిట్ అధ్యక్షులు, సెక్రటరీలు, ప్రాథమిక సభ్యులు, మహిళా ఉద్యోగులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు, ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొని గ్రాండ్ సక్సెస్ చేశారన్నారు. ఇఫ్తార్ విందు అనంతరం అందరూ పరిశుభ్రమైన విందు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల ఆరోగ్యం & సంపద కోసం మౌలానా మొహమ్మద్ రియాజుద్దీన్ రక్షబంది మరియు మౌలానా మహమ్మద్ ఖలీముద్దీన్ తో నమాజ్ఎమగ్రిబ్ నిర్వహించి ప్రార్ధనలు చేశారు. డాక్టర్ ముజీబ్ మీడియాతో మాట్లాడుతూ ఎమ్ఎన్జే క్యాన్సర్ ఆసుపత్రిలో భోజనం నిర్వహించడం, దేవాలయాల్లో భోజనం ఏర్పాటు చేయడం, అనాథ ఆశ్రమంలో అవసరమైన





సరుకులు ఏర్పాటు చేయడం, రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందులు నిర్వహించడం తన తల్లిదండ్రుల ఆశీర్వాదం, కుటుంబ సభ్యులు, యూనియన్‌ల మద్దతు అని అన్నారు. ఇఫ్తార్ దావత్‌లో పాల్గొన్న ఉద్యోగులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ బొల్లు కిషన్, TGO ప్రెసిడెంట్ ఏలూరి శ్రీనివాస్, సెక్రటరీ సత్యనారాయణ, TNGOస్ సెంట్రల్ యూనియన్ ప్రెసిడెంట్ మారం జగదీశ్వర్, అసోసియేట్ ప్రెసిడెంట్ కస్తూరి వెంకట్, కొండల్ రెడ్డి, శ్రీమతి శైలజ పాల్గొన్నారు.

# వృద్ధులు, మహిళల ఫిర్యాదులపై నిర్లక్ష్యం వద్దు

## సిపి తరుణ్ జోషి రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఉన్నతాధికారులతో రివ్యూ

**విశాలభారతి, హైదరాబాద్:**

వృద్ధులు, మహిళలపై జరిగే నేరాలను అధికారులు నిర్లక్ష్యం చేయవద్దని, వారి ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని రాచకొండ సిపి తరుణ్ జోషి అన్నారు. రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి ఐ.పి.ఎస్ ఎల్బీనగర్ జోన్ డీసీపీ, ఎల్బీనగర్ ఏసిపి, ఇన్స్పెక్టర్లతో బుధవారం క్రైమ్ రివ్యూ మీటింగ్ కామినేని హాస్పిటల్ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఎల్బీనగర్ జోన్ లోని వివిధ స్టేషన్లలో నమోదైన పోక్సో కేసులు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు, పెండింగ్ గ్రేవ్ కేసుల విచారణ, ఇతర కేసుల విచారణ పురోగతి మీద సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ .. ఎల్బీనగర్ జోన్ పరిధిలో జరిగే నేరాలను అదుపులో ఉంచాలని, నేర నియంత్రణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదు చేయడానికి వచ్చే బాధితులతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని, వారి బాధలను ఓపికగా విని తగిన న్యాయం చేయాలని సూచించారు. ఎల్బీనగర్ జోన్ లోని ఆయా స్టేషన్ల సిబ్బంది పనితీరు గురించి తెలుసుకున్నారు.




వృద్ధులు, మహిళల పట్ల నేరాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు, వారి ఫిర్యాదులకు తక్షణమే స్పందించి సత్వర న్యాయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్బీ నగర్ డీసీపీ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, ఎసిపిలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టుకు బాబా రాందేవ్ క్షమాపణలు

## ప్రత్యక్షంగా కోర్టుకు హజరైనా యోగా గురువు

**విశాలభారతి:**

యోగా గురువు బాబా రాందేవ్ పతంజలి ఉత్పత్తుల గురించి తప్పుడు యాడ్స్ ఇచ్చిన కేసులో మంగళవారం సుప్రీంకోర్టు ముందు క్షమాపణలు చెప్పారు. ఆ కేసులో ప్రత్యక్షంగా మంగళవారం ఆయన కోర్టుకు హాజరయ్యారు. రాందేవ్, బాలకృష్ణలు వ్యక్తిగతం హాజరు కావాలని కోర్టు ఆదేశించిందని, ఆ ఆదేశాల ప్రకారం ఆ ఇద్దరూ కోర్టుకు వచ్చినట్లు వాళ్ల తరపు న్యాయవాది వెల్లడించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ దాఖలు చేసిన కేసులో రాందేవ్ బాబా క్షమాపణలు తెలిపారు. పతంజలి సంస్థ ఉత్పత్తులకు గురించి మెడికల్ యాడ్స్ ఇవ్వడాన్ని సుప్రీంకోర్టు తప్పుపట్టింది. ఈ కేసులో గతంలో పతంజలి ఎండీ ఆచార్య బాలకృష్ణ ప్రత్యక్షంగా కోర్టుకు క్షమాపణలు చెప్పారు. జస్టిస్ హిమా కోహ్లీ, అషానుద్దీన్ అమానుల్లాలతో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది. వారం రోజుల్లోగా మెడికల్ యాడ్స్ కేసులో కొత్త అఫిడవిట్ దాఖలు చేయాలని బాబా రాందేవ్, బాలకృష్ణకు సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చింది.



## కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను అమలు పర్చాలి

■ **పైడిపల్లి అరవింద్**



**సైదాపూర్, విశాల భారతి:**ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాలని,బీఆర్ఎస్ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలను కొనసాగించాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు పైడిపల్లి అరవింద్ అన్నారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఊహించిన విధంగా ప్రజలిచ్చిన తీర్పును శిరసావహిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు.ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు,తెలంగాణలోని వనరులకు పొంతన లేదన్నారు. బీఆర్ఎస్ లేకుంటే తెలంగాణ ఏర్పడేది కాదని అన్నారు. అధికారంలోకి వచ్చామని అహంకారంతో వ్యవహరిస్తే అడ్డంకులు ఏర్పడతాయని అన్నారు.

## ఎండల పట్ల అప్రమత్తంగా ఉండాలి

■ **ముల్కనూర్ పిహెచ్ సి వైద్యాధికారి డా.రాజశేఖర్**



**భీమదేవరపల్లి, విశాల భారతి**:వేసవి కాలంలో ఎండ తీవ్రత నుంచి తట్టుకునేందుకు ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. రాజశేఖర్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎండల్లో ఎక్కువగా తిరిగితే శరీరం అలసటకు లోనై డీహైడ్రేషన్ గురవుతారన్నారు. ముఖ్యంగా చర్మ, కళ్ల సమస్యలు అధికంగా వస్తాయని తెలిపారు. ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, తాజాగా ఉన్న ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ రోజుకి 5 నుంచి 6 లీటర్ల నీటిని తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. పి హెచ్ సి లో ఓఆర్ఎస్ ప్యాకేట్స్ అందుబాటులో ఉన్నాయని ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకొవలని ఆయన సూచించారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన అడిషనల్ డీఆర్డీఓ

**భీమదేవరపల్లి, విశాల భారతి:**మండల కేంద్రంలోని వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాసరావు, మండల తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో వీరేశంతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా అడిషనల్ డిఆర్డిఓ మాట్లాడుతూ సన్ స్ట్రోక్ పై ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు తగినన్ని అందుబాటులో ఉంచాలని సిబ్బంది కి సూచించారు. మందుల నిల్వల గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా పని చేస్తున్న కార్మికులకు ఓఆర్ఎస్ ప్యాకెట్ గ్రామంలోని ఏఎన్ఎం ఆశ సిబ్బందితో అందజేయాలని కోరారు. ఇందులో డాక్టర్ రెహమాన్,డా. రుబీనా, కే ఎల్ ఎన్ స్వామి, సుజన, మౌనిక, స్వప్న పాల్గొన్నారు.



## బహుజన రాజ్య స్థాపకుడు శివాజీ మహారాజ్

**వనపర్తి, విశాల భారతి:**జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో భారతమాత ముద్దుబిడ్డ ధైర్యానికి దేశభక్తికి ధీరత్వానికి దైవభక్తికి మరాఠా సామ్రాజ చక్రవర్తి మహా పోరాటయోధుడు చత్రపతి వీర శివాజీ 344 వ వర్ధంతిని, టీజేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రజా వాగ్గేయకారడు రాజారాంప్రకాష్ మాట్లాడుతూ ..భారతమాత ముద్దుబిడ్డ బహుజనుల స్ఫూర్తి దాత జాతి గర్వించదగ్గ నేత మహారాష్ట్ర పరిపాలన మొట్టమొదటి జాతీయ ప్రభుత్వాన్ని నెలకొల్పిన పరిపాలనా దక్షుడు అష్ట సూత్రాలను ప్రకటించిన 17 ఏళ్ల వయసులో మొట్టమొదటిసారి యుద్ధంచేసి బీజాపూర్ సామ్రాజ్యాన్ని సొంతం చేసుకున్న సహస వీరుడు భరతమాత ముద్దుబిడ్డ చత్రపతి వీర శివజీ. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు, పట్టణ కౌన్సిలర్ నాగన్న యాదవ్,కవి శ్రేష్టుడువ్యాఖ్యాత డాక్టర్ నరసింహ శర్మ, తెలంగాణ రాష్ట్ర రజక సంఘం ప్రధాన కార్యదర్శి ఇటిక్యాల బండలయ్య, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు తగవుల వెంకటస్వామి, ముస్లిం మైనార్టీ నాయకుడు బాలేమియ. తదితరులు పాల్గొన్నారు.



## త్వరలోనే వివిధ శాఖల సమస్యలను పరిష్కరిస్తాం

**సిరికొండ, విశాల భారతి:**సిరికొండ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఎంపీపీ సంగీత రాజేందర్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొని ఆయా శాఖల పనులను, సమస్యలను అధికారులకు చదివి వినిపించారు. అందులో వ్యవసాయ శాఖ విద్యుత్ శాఖ ఆరోగ్య వైద్య శాఖ, విద్యాశాఖ మొదలగు 19 శాఖలపై సమీక్ష సమావేశం నిర్వహించి, వీటిపైన ఎంపీపీ సంగీత మాట్లాడుతూ... వివిధ శాఖలలో ఉన్నటువంటి సమస్యలను, వాటిపై సమీక్ష నిర్వహించి వాటి సమస్యల పరిష్కారానికై అధికారులతో చర్చించి వారికి చెప్పడం జరిగిందని, త్వరలోనే వివిధ శాఖల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ఎంపీడీవో లక్ష్మీప్రసాద్, మండల రెవెన్యూ అధికారి రవీందర్రావు పాల్గొన్నారు.







# అబద్ధపు హామీల కాంగ్రెస్ ను ఓడించాలి

■ **కాంగ్రెస్ పాలనలో కరువు, విద్యుత్ సమస్యలు**
■ **ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్**

**వనపర్తి, విశాల భారతి:**రాబోయే పార్లమెంటు ఎన్నికలు వంద రోజుల అబద్ధాల కాంగ్రెస్ ప్రభుత్వం, పదేళ్లు నిజమైన పాలన అందించిన బీ ఆర్ ఎస్ ల మధ్య జరిగే ఎన్నికలని, ఈ ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ విజయం ఖాయమని నాగర్ కర్నూలు పార్లమెంట్ బీ ఆర్ ఎస్ అభ్యర్థి ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పార్టీ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అసెంబ్లీ ఎన్నికల్లో అబద్ధపు హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ను నమ్మి ఓట్లేసిన ప్రజలు వంద రోజుల్లోనే మోసపోయారన్నారు. గత పదేళ్లు తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని ప్రజలు ఇప్పుడు కోరుకుంటున్నారని తెలిపారు. అధికార పార్టీ నేతలు బీ ఆర్ ఎస్ నాయకులను ఎన్ని ప్రలోభాలు పెట్టినా, బెదిరింపులకు పాల్పడినా రానున్న లోక్ సభ ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.

**సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి:**
బీఆర్ఎస్ నేతలను భయభ్రాంతులకు గురి చేసి, కాంగ్రెస్ లో చేర్చుకుంటూ బీ ఆర్ ఎస్ ను ఖాళీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనడమంటే తెలంగాణ ఉద్యమ కారులను అవమానించడమేనన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య కేవలం రెండు శాతం ఓట్లేనని తెలిపిన ఆయన కాంగ్రెస్ నాయకులు అధికారం రాగానే ఎగిరెగిరి పడుతున్నారని విమర్శించారు.

**రావుల చంద్రశేఖర్ రెడ్డి:**
కాంగ్రెస్ నాయకులు అధికారం అండతో బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. బెదిరింపులకు కార్యకర్తలు ఎవరు భయపడాల్సిన అవసరం లేదన్న ఆయన కార్యకర్తలపై పోలీసులు పెట్టే అక్రమ కేసులపై అవసరమైతే నల్ల కోట్లు తొడుక్కొని కోర్టుల్లో వాదించేందుకు తాను, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సిద్ధంగా ఉన్నామని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. ఈ సన్నాహక సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల మాజీ చైర్మన్ రజిని సాయి చంద్, పార్టీ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, నాయకులు పాల్గొన్నారు.



## నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించాలి

**వనపర్తి, విశాల భారతి:** జిల్లా పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు ఈవీఎంలు, వీ వీ ప్యాట్ల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం నగేష్, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లాలోని 296 పోలింగ్ స్టేషన్లు, 11 ఆగ్జిలరి పోలింగ్ కేంద్రాలకు అవసరమైన ఈవీఎంలు, వీ వీ ప్యాట్ల ను మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించి ఎంచుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. మానవ ప్రమేయం లేకుండా పారదర్శకంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలను నిర్వహించేందుకు కంప్యూటర్ ద్వారా ర్యాండమైజేషన్ చేసి ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు కంట్రోల్ యూనిట్లు 125 శాతం, బ్యాలెట్ యూనిట్లు 125 శాతం వివిప్యాట్ లు మాత్రం 140 శాతం తీసుకోవడం జరిగిందని తెలిపారు. దీనిప్రకారం ప్రస్తుతం ఈ.వి.యం గోదాంలో నుండి 383 బ్యాలెట్ యూనిట్లు, 383 కంట్రోల్ యూనిట్లు 429 వివిప్యాట్ లను ఎంచుకొని పార్లమెంట్ ఎన్నికలకు ఎ.ఆర్.ఒ అయిన యం. నగేష్ అదనపు కలెక్టర్ రెవెన్యూ కు అప్పగిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం నగేష్, ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ రమేష్ రెడ్డి, కిషన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

**వనపర్తి, విశాల భారతి:**జిల్లా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. బుధవారం గోపాలపేట మండల పరిధిలోని ధనసింగ్ తండాలో నెలకొల్పిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ రెవిన్యూ ఎం నగేష్, ప్రత్యేక అధికారి లక్ష్మి బాయి తో కలిసి ప్రారంభించారు. కొనుగోలు కేంద్రం వద్ద మౌలిక సౌకర్యాలను పరిశీలించారు. గన్నీ బ్యాగులు, తేమ కొలిచే యంత్రాలు, వేయింగ్ మెషీన్లు సరిపడా అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. అనంతరం తండాలో తాగునీటి సరఫరా పై పంచాయతీ సెక్రటరీని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మార్వో శ్రీనివాసులు, యం.పి. వో. హుస్సేనప్ప, పంచాయతీ కార్యదర్శి బాలరాజు, వ్యవసాయ అధికారులు, పి పి సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి పని కూలీలకు మంచినీటి సదుపాయం కల్పించాలి

■ **ఎంపీడీవో బాలకృష్ణ**

**ధర్పల్లి, విశాల భారతి:**ధర్పల్లి మండలములో ఉపాధి హామీ సిబ్బందితో వారాంతపు సమావేశం ఎంపీడీవో బాలకృష్ణ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభం అయిన దృష్ట్యా ప్రతి గ్రామములో 200 మందికి తగ్గకుండా ఉపాధి కల్పించాలని, పని ప్రదేశములో త్రాగునీరు, ఓఆర్ఎస్ పాకెట్స్, ఫస్ట్ ఎయిడ్ కిట్ ఏర్పాటు చెయ్యాలని అలాగే వేసవి కాలం తీవ్రంగా ఉన్నందున ఉపాధి కూలీలకు ఉదయం 610 వరకు పని కల్పించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.



## వివాహ వేడుకల్లో పాల్గొన్న రూరల్ ఎమ్మెల్యే

**సిరికొండ, విశాల భారతి:**సిరికొండ మండల కేంద్రంలో బుధవారం ఎం ఎన్ ఫంక్షన్ హాల్లో రమేష్ గౌడ్ కూతురి వివాహనీకి ముఖ్యఅతిథిగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, మాండవ వెంకటేశ్వరరావు, తాహెర్బిన్ ఆంధాన్ హాజరైయి నూతన వధువరులని ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే వెంట ఉర్దూ అకాడమిక్ చెర్మన్ తహెర్, మండావా, భాస్కర్ రెడ్డి, నగేష్, బాకారం రవి కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.



## కత్తెర పురుగు నివారణకు చర్యలు

**ధర్పల్లి, విశాల భారతి** :మండలంలోని మైలారం,చల్లగరిగే గ్రామాల్లో కత్తెర పురుగు సోకిన సజ్జ పంటను వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలించారు.ఈ సందర్భంగా నిజామాబాద్ రూరల్ వ్యవసాయ శాఖ పీడీఏ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ.... ప్రస్తుతం సజ్జ పంటలో కత్తెర పురుగు ఉధృతి అధికంగా ఉన్నట్లు గమనించడం జరిగిందని తెలిపారు.ప్రస్తుత వేడి వాతావరణంలో కత్తెర పురుగు తన జీవిత చక్రాన్ని తొందరగా ముగించుకునేందుకు పంటలను విచ్చలవిడిగా ఆశించి పంటను తీవ్రంగా నష్టపరుస్తుందని అన్నారు.కావున రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. క్లోరాంత్రినెలిప్రోల్ 0.4 మీ.లి. లేదా స్పైనాటోరం 0.5 మీ.లి. లేదా థమోమెతక్సీమ్ లాండా సాహలోత్రిన్ 0.25 మి.లి. వీటిలో ఏదైనా ఒకదానిని 200 లీటర్ల నీటిలో కలుపుకొని పిచికారీ చేసుకోవడం ద్వారా సజ్జ పంటలో కత్తెర పురుగును అరికట్టవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీఏ ప్రదీప్ కుమార్,మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్,రైతులు తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలకు పరామర్శ

■ **రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి**

**సిరికొండ, విశాల భారతి:**సిరికొండ మండల కేంద్రంలో ఇటీవలే కరెంటు షాక్ తో మరణించిన బాబురావ్ కుటుంబాన్ని, అనారోగ్యంతో మరణించిన మోహన్, తెడ్డుగణేష్, రిక్క రాజన్న, చిన్నవాల్గాట్ లో గుండెపోటుతో మరణించిన నూతపల్లి గంగాధర్ కుటుంబాన్ని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే. డా.భూపతిరెడ్డి పరామర్శించి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కుటుంబ సభ్యులకు అన్ని రకాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం తరపునుండి అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రంలో దేగాం సాయన్న,బాకారం రవి, రోడ్ల గోవర్ధన్ రెడ్డి, బడాల మైపాల్, రావూట్ల ఎర్రన్న,మహేష్‌రెడ్డి, లడ్డు, సురేష్,శ్రీనివాస్ తదితరులు పాలుగోన్నారు.

## ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేత



**ధర్పల్లి, విశాల భారతి:**వేసవికాలంలో భానుడి తీవ్రత పెరిగినందున ధర్పల్లి ప్రభుత్వ ఆసుపత్రి తరఫున మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్ కుమార్ కు ఓఆర్ఎస్ ప్యాకెట్స్ సి.హెచ్.సి. మెడికల్ ఆఫీసర్ డాక్టర్.సుశాంత్ రెడ్డి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ... వడదెబ్బ తలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్. సుశాంత్ రెడ్డి, హెల్త్ సూపర్వైజర్ రాజేందర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# దుద్దెనపల్లిలో కవాతు

■ **రూరల్ సీఐ పులి వెంకట్ గౌడ్**

**సైదాపూర్, విశాల భారతి:** మండలంలోని దుద్దనపల్లి లో బుధవారం హుజురాబాద్ రూరల్ సీఐ పులి వెంకట్ గౌడ్ ఆధ్వర్యంలో కేంద్ర బలగాల,పోలీసులతో తనిఖీలు నిర్వహించారు. ప్రతి వీధిలోను కేంద్ర పోలీస్ బలగాల తో కవాతు నిర్వహించి,అనుమానం వచ్చిన వ్యక్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రూరల్ సీఐ మాట్లాడుతూ త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు కేంద్ర బలగాలతో తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. ఊరులోకి ఎవరైనా కొత్త వ్యక్తులు వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రశాంతమైన పల్లెల్లో ఎవరైనా అల్లర్లు సృష్టించాలని చూస్తే కఠిన చర్యలతోపాటు, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జన్ను ఆరోగ్యం,హెడ్ కానిస్టేబుల్ కొమురయ్య, పోలీసులు పాల్గొన్నారు.



# ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేత

**ధర్పల్లి, విశాల భారతి:** వేసవికాలంలో భానుడి తీవ్రత పెరిగినందున ధర్పల్లి ప్రభుత్వ ఆసుపత్రి తరపున మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్ కుమార్ కు ఓఆర్ఎస్ ప్యాకెట్స్ సి.హెచ్.సి. మెడికల్ ఆఫీసర్ డాక్టర్.సుశాంత్ రెడ్డి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ... వడదెబ్బ తలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్. సుశాంత్ రెడ్డి, హెల్త్ సూపర్వైజర్ రాజేందర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**ధర్పల్లి, విశాల భారతి :** ధర్పల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి చెలిమెల నర్సయ్య తల్లి ఇటీవల స్వర్గస్తులయ్యారు వారి కుటుంబాన్ని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి పరామర్శించారు.అనంతరం ధర్పల్లి మాజీ సర్పంచ్ ఆర్మూర్ పెద్ద బాల్ రాజ్ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని కూడా పరామర్శించి వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ నివాళులు అర్పించారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి ని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ధర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిన్న బాల్ రాజ్,పుప్పాల సుభాష్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# మాదిగలను రాజకీయంగా భూస్థాపితం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ

**మంచిర్యాల, విశాల భారతి:** కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో ఒక్క పార్లమెంట్ సీటు కేటాయించక పోవడానికి ఎంఆర్పియస్ జిల్లా అధ్యక్షులు చెన్నూరి సమ్మయ్య మాదిగ నిరసన వ్యక్తం చేశారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి స్థాయికి ఎదగడానికి మాదిగలే కారణం అని అన్నారు. ఇదే విషయాన్ని అనేక సందర్భాలలో చెప్పిన రేవంత్ రెడ్డి తీర ముఖ్యమంత్రి పీఠం ఎక్కాక దాన్ని కాపాడటం కోసం ఎస్సీలకు సరెండర్ అయ్యి మాదిగలను రాజకీయంగా భూస్థాపితం చేస్తున్నారని అన్నారు. ఉసరవెల్లిల పార్టీలు మారుస్తున్న వారికే ఈరోజు కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సీట్లు కేటాయించింది. అందులో పెద్దపల్లి పార్లమెంట్ సీటు వివేక్ కొడుకు వంశీకి, వరంగల్ పార్లమెంట్ సీటు కడియం కూతురు కావ్యకి కేటాయించింది. ఇక పోతే నాగర్ కర్నూల్ పార్లమెంట్ సీటు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సోదరుడు మల్లు రవికి కేటాయించింది కాంగ్రెస్ పార్టీ కుటుంబ పాలనకు తెర లేపింది అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకి కాంగ్రెస్ పార్టీ తక్షణమే రెండు పార్లమెంట్ సీట్లు కేటాయించాలి లేని పక్షంలో మాదిగలందరు కాంగ్రెస్ పార్టీనీ వీడి సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్న పార్టీ వైపు వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పియస్ జిల్లా అధ్యక్షులు చెన్నూరి సమ్మయ్య మాదిగ, ఎంఆర్పియస్ పట్టణ ఇంఛార్జి చిప్పకుర్తి మల్లేష్ మాదిగ, ఎంఆర్పియస్ మందమర్రి మండల ఇంఛార్జి జీడి సారాంగం మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని చూసి తట్టుకోలేకపోతున్నారు

■ **మానాల మోహన్ రెడ్డి**



**బాల్కొండ, విశాల భారతి:** కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని చూసి బిజెపి, బిఆర్ఎస్ నాయకులు బెంబేలెత్తిపోతున్నారని నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు,రాష్ట్ర కోపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం భీమ్‌గల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా జీవన్ రెడ్డి పేరును ప్రకటించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో కొత్త ఉత్తేజం మొదలైందని,అదేవిధంగా గత పది సంవత్సరాలుగా కవిత,అరవింద్ లను ఎంపీగా గెలిపించడం ద్వారా నియోజకవర్గం పూర్తిగా వెనుకబడిపోయిందని అన్నారు. అనుభవం లేని వారిని గెలిపించుకోవడం ద్వారా పార్లమెంట్ యొక్క స్థితిగతులు పూర్తిగా మారిపోయాయని,దీనిని జిల్లా ప్రజలు గమనించారని ఆయన అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే రాష్ట్రంలో గణనీయమైన మార్పులు తీసుకువచ్చిందని అన్నారు. అజ్ఞాని అయినా అరవింద్ చేతిలో నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పెట్టి పూర్తిగా నియోజకవర్గం అభివృద్ధి వెనుకబడి విధంగా చేసుకోవడం జరిగిందని ,కావున నియోజకవర్గ ప్రజలు సరైన ఆలోచనతో అనుభవాగ్నులైన జీవన్ రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని మానాల మోహన్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బొదిరే స్వామి, పట్టణ అధ్యక్షుడు జె.జె నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



# మహిళ అంత్యక్రియలకు ఆర్థిక సాయం

**చిట్యాల, విశాలభారతి:** పట్టణానికి చెందిన నల్ల గొండ పెంటమ్మ మరణించడంతో నిరుపేద కుటింబికురాలు కావడంతో ఆమె అంత్యక్రియల కోసం నల్ల గొండ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్ల సూచనతో ఆర్యవైశ్య సంఘం సభ్యులు 40 వేల రూపాయలు జమ చేసి వారి కుటుంబానికి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నల్ల గొండ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, నల్లగొండ జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు పందిరి గీతమ్మ, చిట్యాల మండలం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తెరెటుపల్లి హనుమంతు, రంగా వెంకన్న పాల్గొన్నారు.



# వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్లు కాంగ్రెస్ లో చేరిక

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండలం ముచ్కూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నుంచి 9 మంది బీఆర్ఎస్ డైరెక్టర్లు బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.చేరిన వారిలో బంగ్లా దేవేందర్,బంగ్లా లక్ష్మీ నరసింహ గౌడ్, బురెడ్డి గంగారెడ్డి, బురెడ్డి చిన్న రాజన్న,ఈదపు శ్రీనివాస్, కైరి లక్ష్మి,తెడ్డీ లావణ్య, బొమ్మెన సాయన్న, వద్యాల లక్ష్మణ్ ఉన్నారు. కాగా 12 మంది డైరెక్టర్లు ఉన్న ముచ్కూర్ సొసైటీలో 9 మంది కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ముచ్కూర్ సొసైటీ కాంగ్రెస్ కైవసం కానుంది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోధిరె స్వామి,జె జె నర్సయ్య, ముచ్కూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు సంతోష్,లింబాద్రి ,కొరాడి రాజు, రాజేష్, నరేందర్ నేనావత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# తెలంగాణకు బిజెపి చేసింది శూన్యం

■ **మతపరంగా విచ్చినం చేసి రాజకీయంగా లబ్ధి పొందాలని బిజెపి చూస్తుంది**
■ **పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఓడించాలి**

సూర్యాపేట, **విశాలభారతి: దేశవ్యాప్తంగా** బిజెపిని ఓడిస్తే దేశంలో స్వేచ్ఛ,స్వతంత్రం, ప్రజాస్వామ్యం మిగులుతుందని, కేంద్రంలో బిజెపి 10 సంవత్సరాలు పాలించి తెలంగాణకు చేసింది ఏమి లేదని, దేశాన్ని మతపరంగా విచ్చిన్నం చేసి రాజకీయ లబ్ది పొందాలని, హిందూ ముస్లింలు గా విభజించి బిజెపి పార్టీ పాలించాలని చూస్తుందని తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరా నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు.
బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డి తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ పార్లమెంటరీ విధానంలో ఉన్న అంశాలను కూడా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోకుండా తుంగలో తొక్కుతుందని రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపిని ఓడించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ మాకు పోటీ కాదని, బిఆర్ఎస్ కు సున్నా ఫలితాలు వస్తాయని అన్నారు. హైదరాబాదులోని తుక్కుగూడ కాంగ్రెస్ బహిరంగ సభను ప్రజలు, కార్యకర్తలు అధిక సంఖ్య లో హజరై దిగ్విజయం చేయాలని ఆయన కోరారు. పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో 13 నుంచి 14 సీట్లను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని అన్నారు. బి ఆర్ఎస్ పార్టీ ఉనికిని కాపాడుకునేందుకు అబద్ధాల ప్రచారం చేస్తున్నారని, సూర్యాపేటలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడేటప్పుడు కరెంటు పోయిందని దిగజారుడు మాటలు మాట్లాడడం చాలా విడ్డూరమన అన్నారు. బి ఆర్ ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఫోన్ టాపింగ్ వల్ల చాలామంది నష్టపోయారని అప్పుడు తెలంగాణ ప్రభుత్వం సంబంధించిన కేసీఆర్, అధికారులు తక్షణమే ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమా వేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ కు ఘన సత్కారం

**బాల్కొండ, విశాలభారతి** బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండలంలో వివిధ శుభకార్యాలలో పాల్గొనడానికి విచ్చేసిన ఎమ్మెల్సీ పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని భీమ్‌గల్ కాంగ్రెస్ నాయకులు ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్సీ గా ఎన్నికైన తర్వాత మండలానికి మొదటిసారిగా వచ్చిన సందర్భంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొదిరే స్వామి, పట్టణ అధ్యక్షులు జెజె నరసయ్య,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుంట రమేష్, అనంతరావు తదితరులు పాల్గొన్నారు.



# రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

**వనపర్తి, విశాల భారతి:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. బుధవారం గోపాల్ పేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, అదనపు కలెక్టర్ ఎం నగేశ్ తో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలో రికార్డులను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స కై వచ్చిన రోగులను ఆసుపత్రి పనితీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. తదుపరి ఫార్మసీ స్టోర్ ఇన్ స్పెక్షన్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవం కోసం వచ్చిన మహిళను ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు.

**తాగునీటి సరఫరాపై తహశీల్దార్ కార్యాలయంలో ఆరా**

మండలంలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గోపాల్ పేట తహశీల్దార్ కార్యాలయం లో తాగు నీటి పై సమీక్ష నిర్వహించారు. ప్రజలకు తాగునీటి ఇక్కట్లు దరి చేరకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**గోపాల్ పేట మిషన్ భగీరథ పంప్ హౌజ్ సందర్శన:**

గోపాల్ పేట మండల పరిధిలోని మిషన్ భగీరథ పంప్ హౌజ్ ను కలెక్టర్ సందర్శించారు. పంప్ హౌజ్ లో వాటర్ ట్రీట్ మెంట్ సక్రమంగా జరుగుతుందా లేదా అని ఆరా తీశారు. ప్లాంట్ (డబ్ల్యూటీపీ) ని పరిశీలించారు. కలెక్టర్ వెంట డీడబ్ల్యూవో లక్ష్మీబాయి, ఎమ్మార్వో శ్రీనివాసులు, ఎస్ ఈ జగన్ మోహన్, ఈఈ మేఘా రెడ్డి, ఏఈలు తదితరులు ఉన్నారు.

# తల్లి పిల్లలకు పోషకాహారం అందించాలి

**వనపర్తి, విశాల భారతి:** జిల్లా వ్యాప్తంగా ఇటుక బట్టి కేంద్రాలలో పనిచేసే పిల్లలకు వారి తల్లులకు పోషకాహారం అందించాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ) సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా సంక్షేమ, విద్య, సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... ఇటుక బట్టి కేంద్రాలలో పనిచేస్తున్న తల్లులు, గర్భిణీ లు, బాలింతలు, పిల్లలకు పోషకహారం అందించాలని అదేశించారు. అదేవిధంగా, అక్కడ ఉండే పిల్లలు చదువుకు దూరం కాకుండా, ప్రత్యేకంగా టీచర్ ను పెట్టి వారికి చదువు చెప్పించాలని విద్యా శాఖ అధి



కారులకు ఆదేశించారు. పిల్లలకి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని హెల్త్ చెకప్ చేయాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మి బాయి, వైద్య ఆరోగ్య శాఖ (ఏవో) శ్రీనివాసులు, సీ డీ పి వో లు, విద్యా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్యానికి ఆక్సిజన్ లాంటిది మీ ఓటు

■ **చౌటుప్పల్ తాసిల్దార్ హరికృష్ణ**

**చౌటుప్పల్, విశాలభారతి:** పట్టణ కేంద్రంలోని స్థానిక నలంద డిగ్రీ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మాక్ ఓటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చౌటుప్పల్ మండలం తహసిల్దార్ ఎస్ హరికృష్ణ మరియు ఎన్ఎస్ఎస్ కన్వీనర్ మద్దిలేటి గార్లు కలిసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ ఎస్ హరికృష్ణ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ఆక్సిజన్ లాంటిది మీ ఓటు అని ఆయన అన్నారు. ఓటు పై అవగాహన కల్పించడానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని ఆయన అన్నారు. మీ ఓటు హక్కును వినియోగించుకొని మిగతా వారితో ఓటు వేయించే విధంగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ కన్వీనర్ మద్దిలేటి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూనే ప్రజాస్వామ్యాన్ని కాపాడే ఓటింగ్ లాంటి అవగాహన కార్యక్రమాలను యూనివర్సిటీ వ్యాప్తంగా విస్తృతంగా నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. విద్యార్థులందరూ అధిక సంఖ్యలో ఓటును వినియోగించుకోవాలని అవగాహన కల్పించామని అన్నారు. ఈ కార్యక్రమంలో నలంద కళాశాల కరెస్పాండెంట్ వల్లమల్ల రాజశేఖర్ ప్రిన్సిపల్ పూలు విష్ణుకుమార్ ప్రోగ్రాం ఆఫీసర్ కట్టెల లింగస్వామి డైరెక్టర్స్ వాలుకొండ శ్రీనివాస్ సిలువేరు దుర్గయ్య అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# బిసి విభాగం మహిళ అధ్యక్షురాలిగా కొండే కోటీశ్వరి

**చౌటుప్పల్, విశాలభారతి:** జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మరియు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య తెలంగాణ రాష్ట్ర బీసీ విద్యార్థి విభాగ మహిళా అధ్యక్షురాలుగా కొండే కోటీశ్వరుని నియమించారు. వారికి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి మహిళా విభాగం అధ్యక్షురాలు కోటీశ్వరి మాట్లాడుతూ విద్యార్థుల, మహిళల, మరియు బిసి హక్కులకై పోరాడుతాననిఆమె పేర్కొన్నారు.ఈ సమావేశంలో అనంతయ్య, నీలం వెంకటేష్, రాజేందర్, జిలపల్ల అంజి, రాందేవ్, బుద్ధ సురేష్, మార్గం శివ, పాల్గొన్నారు.



# రైతులకు సౌకర్యాలు కల్పించాలి

■ **డిఆర్డిఓ పిడి మధుసూదన్ రాజ్**

**సూర్యాపేట, విశాలభారతి**: ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు దాన్యం తీసుకువచ్చిన రైతులకు కొనుగోలు కేంద్రాలలో ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పించాలని డిఆర్డిఓ పిడి మధుసూదన్ రాజ్ సూచించారు. బుధవారం సూర్యాపేట మండల పరిధిలోని ఇమాంపేట గ్రామంలోని రెండు దాన్యం కొనుగోలు కేంద్రాలను అకస్మికంగా ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని సీరియల్ ప్రకారం కాంటాలు వేయాలని, రైతులకు డబ్బులు సకాలంలో అందేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా దాన్యం కొనుగోలు కేంద్రాలకు నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఎపిఏం వెంకయ్య, సిసి సైదులు తో పాటు కేంద్రాల నిర్వహకులు ఉన్నారు.



# కౌన్సిలర్లకు, ఎక్స్ అఫీషియో సభ్యులకు నోటీసుల జారీ

■ **కలెక్టర్ ఆదేశాలతో అధికారులు బలపరీక్షకు రంగం సిద్ధం**

**వనపర్తి, విశాల భారతి:** గడిచిన మూడేళ్ల కాలం నుంచి వనపర్తి మున్సిపాలిటీలో ముసలం రాజుకుంది. చాలా రోజులుగా చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు వైదొలికి పోవాలని చేస్తున్న నాటక రాజకీయాలకు మూడు రోజుల్లో తెరపడనుంది. ఇప్పటికే మున్సిపల్ పాలకవర్గం తర్జనభజనలు ఉండడం వల్ల ప్రజా సమస్యలు పట్టించుకునే నాథుడు కరువయ్యాడు. బడ్జెట్ సమావేశం తర్వాత ఇప్పటివరకు ఏ సమావేశం జరగలేదు . పుర ప్రజలకు మరిన్ని సిటిజన్ సేవలు , పన్ను వసూలు, 90% రాయితీ, 5% రిబేట్ అధికారులు అలసత్వానికి , వారి పనితీరుకు అద్దం పడుతుందని ఆరోపణలు చేస్తున్నారు.

**నోటీసులు జారీ చేయడంతో నాటకీయ పరిణామాలు:**

ఫిబ్రవరి నెలలో 27న జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ బీఆర్ఎస్ కౌన్సిలర్లు అవిశ్వాసానికి పెట్టాలని నోటీసు ఇచ్చిన విషయం తెలిసిందే. గత నెల 19 న చైర్మన్ వైస్ చైర్మన్ పదవులకు వ్యక్తిగత కారణాలు, బీఆర్ఎస్ అధిష్టానం మేరకు రాజీనామాలు చేయడం జరిగింది. నాటి నుంచి రాజకీయ వ్యూహాత్మక పరిణామాలతో, అవిశ్వాసం పెట్టాలని కలెక్టర్ కు నోటీస్ ఇచ్చిన బిఆర్ఎస్ కౌన్సిలర్లే ఇటీవల కాంగ్రెస్ పార్టీలో తీర్థం పుచ్చుకొనడం, మరికొందరు కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు టచ్ లో ఉండడం వనపర్తి మున్సిపల్ రాజకీయాలు మరింత వేడెక్కాయి. ఈ నెల 6 న జరిగే బలపరీక్షలో నిరూపణ చేసుకునేది ఎవరో...? 33 మంది కౌన్సిలర్లకు గాను, గతంలో 22 మంది కౌన్సిలర్లు బిఆర్ఎస్ వాళ్లే రాజకీయ చదరంగంలో అధికారం ఎక్కడ ఉంటే అక్కడే నాయకులు తీర్థాలు పుచ్చుకోవడం పరపటిగా మారింది.



# ఆర్థిక సహాయం అందజేత

**రామన్నపేట, విశాలభారతి:** మండలం వెల్లంకి గ్రామంలో తలారి స్వామి అనారోగ్యంతో మరణించారు. వారి భౌతికకాయాన్ని గ్రామ మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి సందర్శించి నివాళులర్పించారు. అనంతరం 10000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. వీరి వెంట బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పున్న వెంకటేశం, గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు ఎడ్ల నరేందర్ రెడ్డి, పిట్ట మహేందర్ రెడ్డి , నకిరేకంటి ఎల్లయ్య, జినుక శాంతి శేఖర్, కర్రే రమేష్ ,పినికేసి గోపాల్ రెడ్డి, ఎడ్ల మల్లారెడ్డి , కంతాల నర్సిరెడ్డి, పాశంసతీష్ రెడ్డి ఉన్నారు.



# ఎన్నికలు సజావుగా సాగేందుకు సహకరించాలి

■ **జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా**

**భద్రాద్రి, విశాలభారతి**: వచ్చే పార్లమెంట్ ఎన్నికలు జిల్లాలో సజావుగా సాగేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా అన్నారు. బుధవారం ఐడిఓసి సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా మాట్లాడుతూరాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తన నియమావళిని సక్రమంగా పాటిస్తూ సహకరించాలని జిల్లాలో జరిగే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు ఈవీఎం మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసామని తెలిపారు. జిల్లాలో పినపాక250, ఇల్లందు242, కొత్తగూడెం253, అశ్వరావుపేట184 మరియు భద్రాచలం180 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 1109 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, 1502(బియూ ఎస్), 1582(సి యు ఎస్) ఈవీఎం మరియ 1618 అందుబాటులో ఉన్నవి మొదటి రాండ మైజేషన్ ప్రక్రియలో భాగంగా 1385, 1385 ఈవీఎం మరియ 1551లను కేటాయించడం జరుగుతుందన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ప్రకారం అదనంగా ఈవీఎం కేటాయింపు ప్రక్రియ చేపట్టామని తెలిపారు. ఓటర్లను మద్యం మనీతో ప్రలోభాలకు గురి చేస్తే సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలన్నారు. ఫిర్యాదుదారుని వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. 100 నిమిషాల్లో ఎన్నికల అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకుంటారని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన వారందరూ ఓటు హక్కును నమోదు చేసుకునేలాగా అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సూపర్డెంట్లు ధారా ప్రసాద్,రంగ ప్రసాద్, ఎన్ఐసీ సుశీల్, ఎలక్షన్ సిబ్బంది నవీన్, ఆమ్ ఆద్మీ పార్టీ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# కిసాన్ మొర్చా కార్యవర్గ సభ్యునిగా బొడిగే వెంకటేష్

**రామన్నపేట, విశాలభారతి:** భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యునిగా శోభనాద్రిపురం గ్రామానికీ చెందిన బొడిగే వెంకటేశ్ గౌడ్ ను కిషాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు పకిర్ రాజేందర్ రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా నియామక పత్రమను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీమోర్చా ప్రధాన కార్యదర్శి నకరికంటి మొగులయ్య, నకిరేకల్ అసెంబ్లీ జైంట్ కన్వీనర్ మాదూరి ప్రభాకర్, జిల్లా కార్యదర్శి తాటిపాముల శివకృష్ణ గౌడ్,రామన్నపేట బీజేపీ మండల అధ్యక్షులు పల్లపు దుర్గయ్య ఉన్నారు.



# నూతన వధువరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి

**దేవరుప్పుల, విశాలభారతి:** చౌదుర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ కొల్లురి సోమయ్యవసంత దంపతుల కూతురు హరిశ్రీగిరితాహరీష్ ల వివాహం కోలుకొండ చందన గార్డెన్స్ లో జరుగగా ఆ వివాహానికి హాజరై నూతన వధువు వరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, వారి వెంట ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేశం, బిఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాం రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్, ప్రధాన కార్యదర్శి చింత రవి, అధికార ప్రతినిధి సుడిగేల హనుమంతు, మండల పార్టీ సీనియర్ నాయకులు దరావత్ రాంసింగ్ నాయక్, జోగు సోమనర్సయ్య, ఎడమ నర్సింహారెడ్డి, మహమ్మద్ ఖాసిం, ఏల సోమసుందర్, నారెడ్డి సంజీవరెడ్డి, మోహన్, తదితరులున్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సూర్యాపేట, విశాలభారతి:** చివ్వెంల మండల పరిధిలోని ఐలాపురం గ్రామంలో బుధవారం ఐకెపి నిర్వహకులు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా ఐకెపి నిర్వాహకులు మాట్లాడుతూ రైతులకు అందు బాటులో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రానికి రైతులు ధాన్యం తీసుకువచ్చి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధర పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం సబ్యులు బోయిల్ల లింగమ్మ, నార్ల శోభ, అరిగ ఉష, మర్రి సైదమ్మ, విబికే శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



# కొమరయ్య విగ్రహానికి నివాళులర్పించిన ఆలేరు ఎమ్మెల్యే

**దేవరుప్పుల, విశాలభారతి:** భూమి కోసం,భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు కణిక, మన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు 'దొడ్డి కొమురయ్య' జయంతి సందర్భంగా దేవరుప్పుల మండలం, కడవెండి గ్రామంలో ఉన్న దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఆలేరు నియోజక వర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, పాలకుర్తి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ హనుమాండ్ల ఝాన్సి రెడ్డి వారి వెంట దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులున్నారు.



# ఘనంగా శ్రీ సీతారామ విగ్రహాల ప్రతిష్ట

**అశ్వాపురం, విశాలభారతి:** దానధర్మ ట్రస్ట్ చైర్మన్ గంటా రాధా ఆధ్వర్యంలో అశ్వాపురం మండలం కుమ్మరిగూడెంలో శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయ నిర్మాణం శ్రీ సీతారాముల హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించబడుతున్నాయని దానధర్మ ట్రస్ట్ చైర్మన్ గంటా రాధా తెలిపారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం కుమ్మరిగూడెం గ్రామంలో నూతనంగా హనుమాన్ ముత్యాలమ్మ నాభి శిల జీవధ్వజ యంత్ర శిలా ప్రతిష్ట మహోత్సవములు జరపబడుతున్నాయని అన్నారు. సుమారు పది లక్షల రూపాయలతో కార్యక్రమాలు వేస్తున్నామని తెలిపారు. ఏప్రిల్ మొదటి నుండి 4వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయని ఘంటా రాధా తెలిపారు. సోమవారం గ్రామ దేవతల పూజ గోపూజ నిర్వహించ బడిందని, రెండవ మంగళవారం తేదీ విఘ్నేశ్వర పూజ తదితర అగ్ని ప్రతిష్ట వాస్తు హోమము నిర్వహించబడ్డాయని తెలిపారు. మూడవ తేదీ ఊరేగింపు నిశ్చితార్థాలు నిత్యబలి గ్రామదీక్ష హోమము నిర్వహించబడతాయన్నారు. గంట రాధా ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్ర స్వామి విగ్రహాల ప్రతిష్ట మరియు హనుమాన్ విగ్రహ ప్రతిష్ట నిర్వహించబడతాయన్నాయని చెప్పారు. శాంతి కల్యాణము ఆశీర్వాదము తదితర కార్యక్రమాలను దానధర్మ ట్రస్ట్ నిర్వహించిందన్నారు. ఇప్పటివరకు లక్షల్లో ఖర్చుపెట్టి సీతారాముల దేవాలయము విగ్రహాల ప్రతిష్ట నిర్వహించామని, సహకరించిన దాతలకు ట్రస్ట్ సభ్యులకు గ్రామ ప్రజలకు ప్రజా ప్రతినిధులకు చైర్మన్ గంట రాధా కృతజ్ఞతలు తెలిపారు.



# అంబేద్కర్ సెంటర్లో నల్ల బ్యాడ్జీలతో నిరసన

**భద్రాచలం, విశాలభారతి:** స్థానిక అంబేద్కర్ సెంటర్ భద్రాచలం నందు మహాజన సోషలిస్టు పార్టీ , ఎమ్మార్పీఎస్, ఎంఎంఎస్ కమిటీల ఆధ్వర్యంలో మాదిగల ద్రోహి రేవంత్ రెడ్డికి బుద్ధి చెబుతామని నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ముద్దా పిచ్చయ్య, మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అలవాల రాజా పెరియర్, మాదిగ దండోరా జిల్లా అధ్యక్షులు గురుజల వెంకటేశ్వర్లు మాదిగలు మాట్లాడుతూ.. మాదిగలను అవమానించిన కాంగ్రెస్ పార్టీని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో భూస్థాపితం చేస్తామని, పార్లమెంట్ సీట్లలో తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీలకు మూడు సీట్లు ఉంటే రాష్ట్రంలోనే అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు ఒక్క సీటు కూడా ఇవ్వకుండా రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాదిగలకు ద్రోహం చేసిందని, దళితుల్లో 20 శాతం గల మాలలకు రెండు సీట్లు కేటాయించి ఊరుకొక్కరు లేని బైండ్ల కులానికి ఒక సీటు ఇచ్చిన రేవంత్ రెడ్డి దళితుల్లో 75% గల మాదిగలకు ఒక్క సీటు కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మాదిగల మద్దతుతోనే నేను ఈ స్థాయికి ఎదిగిన అని,నా సొంత కులం నన్ను పట్టించుకోకపోయినా మాదిగలు మాత్రం నా ప్రతి ఎదుగుదలలో వెన్నంట ఉన్నరని అనేక వేదికల మీద మాట్లాడిన రేవంత్ రెడ్డి ఇప్పుడు మాదిగలకు అవకాశాలను ఇవ్వకుండా అవమాన పరుస్తూ నమ్మకద్రోహానికి పాల్పడ్డాడని అన్నారు. మాదిగలకు ద్రోహం చేసిన పార్టీలన్నీటిని భూస్థాపితం చేశామని కాంగ్రెస్ పార్టీకి కూడా అదే గతి పడుతుందని హెచ్చరించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని ఓడించడం కోసం మాదిగలమంతా ఏకమవుతామని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎం.ఎస్.పి జిల్లా ఉపాధ్యక్షులు కొప్పుల తిరుపతి మాదిగ, ఎం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు కుమ్మరి వెంకటేశ్వర్లు మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# వధూవరులను ఆశీర్వదించిన నల్ల శ్రీరాములు

**దేవరుప్పుల, విశాలభారతి:** గ్రామానికి చెందిన మాజీ ఎంపిపి కొల్లూరి సోమయ్యవసంత దంపతుల కూతురు హరిశ్రీగిరితాహరీశ్ ల వివాహం కొలుకొండలోని చందన గార్డెన్ లో జరుగగా ఆ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు వారి వెంట మండల సీనియర్ నాయకులు ధర్మారెడ్డి,బీసీసెల్ అధ్యక్షుడు కాడబోయిన గణేష్,బోనగిరి యాకస్వామి,మాజీ సర్పంచ్ రెడ్డిరాజుల రమేష్, పులిగిల్ల వెంకన్న, తోటకూరి వెంకన్న, రెడ్డిరాజుల యకన్న,పులిగిల్ల ఎల్లయ్య, తోటకూరి వెంకన్న, తదితరులున్నారు.



# పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటుదాం

■ **పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు**

**మణుగూరు, విశాలభారతి :** కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే కాంగ్రెస్ పార్టీని పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించేలా చేస్తాయని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మణుగూరు పట్టణంలో గల డీవి ఫంక్షన్ హాలులో పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బలరాం నాయక్ హాజరై మాట్లాడారు. తనను పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ నెల 6న హైదరాబాద్ తుక్కగూడలో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలనీ కోరారు. పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు,అధిక సంఖ్యలో పాల్గొని భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు.



# దశ దిన కార్యక్రమానికి చేయూత

■ **కటికం జోగయ్య ఫౌండేషన్**

**గరిడేపల్లి, విశాలభారతి**: మండలం పొనుగోడు గ్రామానికి చెందిన షేక్ సలీం గత వారం రోజులు క్రితం మరణించడం జరిగింది. వారి కుటుంబానికి కటికం జోగయ్య ఫౌండేషన్ (KJ) ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి కుటుంబ సభ్యులకు వేణు అన్న చేతుల మీదుగా 3000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు. 25 కేజీల బియ్యం నిత్య అవసర సరుకులు అందజేశారు.




# నీటి సమస్యలు తలెత్తకుండా చూడాలి

■ **ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి**

**నూతనకల్, విశాలభారతి**: వేసవిలో మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో నీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు ప్రజాప్రతినిధులు జాగ్రత్త వహించాలని ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి అధ్యక్షత వహించి మాట్లాడారు. అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఆయా శాఖల అధికారులు తమ నివేదికలను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, ఎంపీడీవో సునీత, ఎంపీ ఓ శశికళ, ఏపీఓ శ్రీరాములు, ఎంఈఓ రాములు నాయక్, ఏపీఎం కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి కల్పించాలి వలసలు ఆపాలి

■ **సీపీఎం మండల కార్యదర్శి ఎస్ కే యాకూబ్**

**గరిడేపల్లి, విశాలభారతి:** ఉపాధి కల్పించి వలసలు ఆపాలని సీపీఎం మండల కార్యదర్శి ఎస్ కే యాకూబ్ డిమాండ్ చేశారు. బుధవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం అబ్బిరెడ్డిగూడెం గ్రామంలో ఆందోళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 39 వేల 865 ఎకరాల వ్యవసాయ భూమి ఉంటే సాగర్ నీళ్లు రాక రైతులు బోర్లు,బావులు కింద 17,000 ఎకరాలు మాత్రమే నాటు పెట్టారని,అందులో 7000 ఎకరాలు ఎండిపోయి పదివేల ఎకరాలు మాత్రమే చేతికొచ్చిందన్నారు. చేతికొచ్చిన పంటకు కూడా కూలీల అవసరం లేకుండా యంత్రాల సహాయంతో పూర్తి చేయడం వలన కూలీలకు ఉపాధి లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. మండలంలో కరువు పరిస్థితి నేపథ్యంలో గ్రామీణ ప్రాంత ప్రజలు వలసలు వెళ్తున్నారని,తద్వారా రోడ్డు ప్రమాదాల్లో అర్ధాంతరంగా మృత్యువాత పడుతున్నారని, గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కింద పనులు కల్పించి వలసలు నివారించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి ప్రతి కుటుంబానికి 20 కేజీల సన్న బియ్యం, నిత్యావసర వస్తువులు పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుజాత రోషమ్మ, గడ్డిరెడ్డి సునీత, పెంటయ్య, పందిరి వీరారెడ్డి, పిచ్చిరెడ్డి, కోట సైదులు, ఏపూరి తిరుపయ్య, బండ్ల సైదులు, యాట ఉప్పమ్మ, ఏపూరి సోమమ్మ, సాలమ్మ,చిలక సరిత, నాగేలు, ముత్యాలమ్మ, గోడ కుమారి తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ

**గరిడేపల్లి, విశాలభారతి:** మండల పరిధిలో ఉన్న గారకుంట తండాగ్రామంలో మజ్జిగ పాకెట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. బుధవారం జనయిత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు ఫౌండేషన్ సభ్యులు నరేందర్ నాయక్ సహకారంతో 50 మంది ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేశారు ఎండ తీవ్రత వలన వడదెబ్బకు గురవుతున్నారని గుర్తించి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ సహకారంతో ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేశారు. ప్రతి ఒక్కరూ ఎండలుఎక్కువగా ఉండటం వల్ల వడ దెబ్బ పై జాగ్రత్తగా ఉండాలని వారు కూలీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ బొబ్బవెంకటరెడ్డి, ఆశా వర్కర్ భవాని, మాజీ ఎంపీటీసీ వెంకట్రామ్ నాయక్, జజు నాయక్, లాలు నాయక్, బచ్చలకురి కోటయ్య, జేత్ర నాయక్, చంద్రరావు, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.



# మహా పాదయాత్ర నిర్వహణ

**మహబూబాబాద్, విశాలభారతి**: జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ బొమ్మ నుంచి అనంతరం టెంపుల్ వరకు డాక్టర్ లకావత్ లక్ష్మి నారాయణ నాయక్ ఆదేశాల మేరకు లంబాడి హక్కుల పోరాట సమతి ఏక్ మాత్రో రాష్ట్ర అధ్యక్షులు మంగీలాల్ నాయక్ ఆధ్వర్యంలో మహా పాదయాత్ర కార్యక్రమం చేపట్టడం జరిగింది. సందర్భంగా ఎల్ హెచ్ పి ఎస్ ఏక్ మాత్రో రాష్ట్ర అధ్యక్షులు వాంకుడోత్ మంగీలాల్ నాయక్ మాట్లాడుతూ.. రాహుల్ గాంధీని దేశ ప్రధానిగా ఎన్నుకోబడాలని అదేవిదంగా పన్నెండు కోట్ల లంబాడీలు మరియు భారతదేశ ప్రజలంతా ఎదురు చూస్తున్నారని మంగీలాల్ నాయక్ అన్నారు. అనంత్రాద్రి వెంకటేశ్వరుని దీవెనలు రాహుల్ గాంధీ పై ఉండాలని జిల్లా కేంద్రములోని అంబేద్కర్ బొమ్మ నుంచి అనంత్రాద్రి వరకు మహా పాదయాత్ర చేయటం జరిగిందని అన్నారు. ఈ పాదయాత్రలో నాతో పాల్గొన్న వారందరికీ ధాన్యవాదాలు తెపినారు. ఈ పాదయాత్రలో మోహన్, అశోక్, శాంతి, పద్మ, మంగమ్మ ఇంకా ఇతర నాయకులు పాల్గొన్నారు.



# ఉద్యోగ విరమణ కార్యక్రమం

**గరిడేపల్లి, విశాలభారతి:** మండలం పొనుగోడు గ్రామానికి చెందిన కదురు సంజీవ (సైదులు), ఉద్యోగ రీత్యా మత్స్య శాఖలో సుదీర్ఘ కాలం పాటు నల్గొండ, రంగారెడ్డి జిల్లా లలో తన సేవలను అందించి, ఇటీవల సీనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగ విరమణ చేసిన సందర్భంగా ఉమ్మడి నల్గొండ జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు, మత్స్య శాఖ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మత్స్య శాఖ అదనపు సంచాలకులు లక్ష్మినారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కదురు సైదులు మత్స్య శాఖలో పనిచేసి అందరితో కలసి మెలసి పనిచేసి అందరి అభిమానం సంపాదించారని అన్నారు. ప్రేమ, సేవా స్వభావం కలిగిన వ్యక్తి, తోటివారికి సహాయం చేయడంలో ముందు వరసలో వుంటారని అన్నారు. తాను నమ్ముకున్న భగవంతుని సేవలో జీవితం గడిపి పేదవారికి నిత్యం సహాయం చేసే వారని అన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ డిప్యూటీ డైరెక్టర్ వెంకయ్య, ఎడి శ్రీనివాస్, సూర్యాపేట జిల్లా మత్స్య శాఖ అధికారి రూపేంద్ర సింగ్, సౌజన్య, సుకీర్తి, మాజి మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.





# రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

■ **ఎమ్మెల్యే మధవరం కృష్ణారావు**

**కూకట్ పల్లి,విశాలభారతి**: కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలిపే లక్ష్యంగా బాలానగర్ డివిజన్లోని ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి ని పరిచయం చేస్తూ కూకట్ పల్లి నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీతో బిఆర్ఎస్ ఎంపీని గెలిపించు కుందామని నియోజకవర్గం లో వేలది కోట్లతో బిఆర్ఎస్ పార్టీ హయంలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ కూకట్ పల్లి నియోజకవర్గాన్ని గతంలో ఎంతో అభివృద్ధి చేశారని, దశాబ్దాల కల బాలానగర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని అనతి కాలంలోనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చిన ఘనత ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వాకే దక్కిందని గుర్తు చేశారు. అంతేకా కుండా మురుగునీటి వ్యవస్థను శుద్ధి చేయడానికి ఎస్ టి పి ప్లాంట్ల నిర్మాణం చేపట్టామని చేసిన అభివృద్ధికి ఓట్లు వేసి బి ఆర్ ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజారిటీ ఇవ్వాలని కృష్ణారావు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# జాబ్ మేళ కు అనూహ్య స్పందన

**సికింద్రాబాద్,విశాలభారతి:**ఆంధ్ర మహిళా సభ కాలేజ్ ఆఫ్ టీచర్ ఎడ్యుకేషన్ కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో బుధవారం కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన జాబ్ మేళా కు అనుహ్య స్పందన లభించింది.ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్, స్టేట్ బోర్డ్ పాఠశాలలైన అరవింద ఇంటర్నేషనల్ స్కూల్ ,కీస్ హై స్కూల్, సాలిడే తెలంగాణ స్కూల్, హార్వర్డ్ స్కూల్ , ఓబుల్ రెడ్డి స్కూల్, తక్షశిల హై స్కూల్ వంటి పలు ప్రముఖ పాఠశాలలు పాల్గొన్నాయి. ఈ జాబ్ మేళ లో వందకు పైగా అభ్యర్థులు పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు.

# పాత బస్సులను నడుపుతున్న అక్షర స్కూల్

■ **2020లోనే ముగిసిన బస్సు ఇన్సూరెన్స్, ఫిట్నెస్, టాక్సీ, బ్రేక్స్ వ్యాలిడిటీ**




**బయ్యారం, విశాలభారతి**: మండలం కొత్తపేట గంధంపల్లి పరిధిలో నడుపుతున్న అక్షర ప్రవేట్ స్కూల్ కరస్పాండెంట్ బోడ రమేష్ రవాణా శాఖ నియమ నిబంధనలకు విరుద్ధంగా పర్మిట్లు లేని పాత బస్సులను నడుపుతున్నాడని పలువురు ఆరోపణలు చేస్తున్నారు. అయితే గత కొంతకాలంగా ప్రభుత్వ పాఠశాలలా కంటే ప్రవేట్ పాఠశాలలకే విద్యార్థినీ విద్యార్థులు ఎక్కువ వెళ్తున్నారు. దీనిని ఆసరాగా చేసుకుని లాభర్జనే ద్వేయంగా ఏజెన్సీ ప్రాంతంలో ఉండబడే గిరిజన ఆదివాసి ప్రజల దగ్గర అధిక ఫీజులు వసూళ్లు చేస్తూ కనీస మౌలిక వసతులు కల్పించడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. అక్షర ప్రైవేట్ స్కూల్లో చదివే విద్యార్థిని విద్యార్థులను స్కూళ్లకు మరియు తిరిగి ఇంటికి పంపించేందుకు ఎక్కువగా మినీ బస్సులోనే వాడుతుంటారు. అయితే ఈ ప్రవేట్ పాఠశాలలో వాడే బస్సులకు రవాణా శాఖ నియమ నిబంధనల ప్రకారం ప్రతి సంవత్సరం పిట్ నెస్ సర్టిఫికేట్ తోపాటు పొల్యూషన్, పొందాల్సి ఉంటుంది. అలాగే పాఠశాల బస్సులను సులభంగా గుర్తించడానికి రెండు వైపులా పాఠశాల పేరు కనబడే విధంగా రాయించాలి. బస్సు లోపలి మరియు వెలుపల భాగం డ్రైవర్ ఫోన్ నెంబర్ వంటి వివరాలు, మరియు బస్సు కిటికీలకు గ్రిల్స్ పెట్టించాలి, స్కూల్ బస్సుల్లో ప్రయాణించే పిల్లల భద్రతను నిర్ధారించడానికి బాధ్యత మేనేజర్ ను పెట్టాల్సి ఉంటుంది. కానీ ఇవేమీ పట్టదు అన్నట్లు అక్షర ప్రవేట్ స్కూల్ కరస్పాండెంట్ బోడ రమేష్ రవాణా శాఖ నియమ నిబంధనలు ఉల్లంఘిస్తూ 2020 సంవత్సరంలోనే అయిపోయిన పిట్ నెస్, ఇన్సూరెన్స్, బ్రేక్స్ వ్యాలిడిటీ అయిపోయిన బస్సులను ఉపయోగిస్తూ చిన్నపిల్లల ప్రాణాలతో చెలగాటం అడుతున్నాడని విద్యార్థుల తల్లిదండ్రులు విమర్శలు చేస్తున్నారు.

# స్మశాన వాటికకు కాంపౌండ్ వాల్ నిర్మించండి

■ **మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి వినతి పత్రం అందజేత**

■ **ఎస్సీ సెల్ అధ్యక్షుడు ,భార్గవ్ సైదులు**



**నేరేడుచర్ల, విశాలభారతి:** మండల కేంద్రంలోని పెంచికలదిన్నె గ్రామంలో గత 100 సంవత్సరాల పైబడిన దళితుల స్మశాన వాటికకు కాంపౌండ్ వాల్ నిర్మించి అట్టి భూమిని పరిరక్షించాలని తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల మరియు పౌరసరఫరాల శాఖ మాత్యులు గౌరవ ఉత్తంకుమార్ రెడ్డి గారికి వినతి పత్రంతో కోరిన నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు వూట్కూరి భార్గవ్ సైదులు.ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ పెంచికల్ దిన్నె గ్రామంలో దళితుల స్మశాన వాటిక అన్యక్రాంతమవుతుందని ఉన్నత అధికారులకు పలుమార్లు వినతిపత్రంతో కోరినా ఇటువంటి స్పందన చూపించలేదని ఆయన అన్నారు. గ్రామంలో దళిత సామాజిక వర్గానికి చెందిన 200 కుటుంబాల మాదిగల స్మశాన భూమికి రక్షణ కల్పించి హద్దురాలతో కాంపౌండ్ వాల్ నిర్మించి అట్టి భూమిని పరిరక్షించాలని గౌరవ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి గారికి వినతి పత్రంతో ఆయన కోరారు. ఈ భూమి మా తాతల కాలం నాటి నుండి దళితులు స్మశాన వాటికగా ఉపయోగిస్తున్నారు అని ఆయన అన్నారు. గౌరవ మంత్రివర్యులు మా మాదిగల ఆత్మ గౌరవాన్ని గౌరవించి దళితుల 100 సంవత్సరాల నాటి స్మశాన భూమిని పరిరక్షించి కాంపౌండ్ వాల్ నిర్మించాలని వినతి పత్రంతో ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కందుల మురళి , గ్రామ పదవ వార్డ్ నెంబర్ వల్దాసు వేణు , మూడో వార్డు నెంబర్ కొత్తపల్లి ఏసు , సిద్ధపంగా సైదులు , కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు సిద్ధపంగా ఆర్కె , సిద్ధపంగ మట్టయ్య , మరియు గ్రామ మాదిగలు జీవన్ , రాజేష్ , రాము తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

■ **కోదాడ పట్టణ సిఐ రాము**

**కోదాడ, విశాలభారతి:** పార్లమెంట్ ఎన్నికలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రజలందరూ సహకరించాలని కోదాడ పట్టణ సీఐ రాము తెలిపారు. బుధవారం పట్టణంలోని పోలీస్ స్టేషన్ నుండి రంగా థియేటర్ సెంటర్ వరకు కేంద్ర పోలీసు బలగాలు సిఐఎస్ఎఫ్, రాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలతో కవాతు నిర్వహించారు. అనంతరం రంగా థియేటర్ ఆవరణలో ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీసులకు తగిన సలహాలు, సూచనలు చేశారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ రంజిత్ రెడ్డి, ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ హుస్సేన్ గౌడ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# కాట నీలం ఒకటయ్యారు

■ **కాట ఇంటికి మంత్రి కొండా సురేఖ**

**పటాన్ చెరు,విశాలభారతి;**పటాన్ చెరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ఒకటయ్యారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధిష్టానం ముందు నీళ్ల మధుకు టికెట్ ప్రకటించి తర్వాత కాట శ్రీనివాస్ గౌడ్ కు కేటాయించింది. దీంతో నీల మధు బీఎస్పీ తరఫున పటాన్ చెరు నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేశారు. ఇదిలా ఉండగా తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరిన నీలం మధుకు కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా ప్రకటించింది. అందరిని కలవడంలో భాగంగా నీలం మధు కాట శ్రీనివాస్ గౌడ్ ను కలిసేందుకు ప్రయత్నించారు. ఆయన అందుబాటులో లేకపోవడంతో ఇద్దరు కలవలేకపోయారు. బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో మెదక్ పార్లమెంట్ సమీక్ష సమావేశం జరిగింది. అక్కడ నీలం మధు కాట శ్రీనివాస్ గౌడ్ కలుసుకున్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి, మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ కొండా సురేఖ, మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ తో కలిసి కాట శ్రీనివాస్ గౌడ్ నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ తో సమావేశమై వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో నీలం మధు గెలుపు కోసం కృషి చేయాలని మంత్రి సూచించారు. పటాన్ చెరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా కలిసి పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ ఆదేశాలకు అనుగుణంగా మెదక్ పార్లమెంట్ పరిధిలో ఎంపీ అభ్యర్థి నీలం మధు గెలుపు కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని చెప్పినట్టు తెలిసింది. దీంతో నీలం మధు కాట శ్రీనివాస్ గౌడ్ ఒకటయ్యారని పటాన్ చెరు నియోజకవర్గంలో టాక్ నడుస్తోంది.



# త్రాగు నీటి ఎద్దడికి ప్రభుత్వం చర్యలు

■ **జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటరావు**

**సూర్యాపేట, విశాలభారతి:** త్రాగునీటి ఎద్దడి నివారణ కొరకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటరావు తెలిపారు. బుధవారం పెన్ పహాడ్ మండలంలోని ఎన్ అన్నారం బ్రిడ్జి వద్ద ఎన్నెస్పీ కెనాల్ ను అదనపు ఎస్పీ మేకల నాగేశ్వరరావు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ త్రాగునీటి ఎద్దడి నివారణ కొరకు నాగార్జున సాగర్ జలాశయం నుండి పాలేరు జలాశయం నింపడానికి మంగళవారం నీటిని విడుదల చేసినట్లు తెలిపారు. త్రాగునీటి కొరకు కాకుండా ఇతర అవసరాల వినియోగం చేయకుండా 26 టీం లను ఏర్పాటు చేసి 126మంది సిబ్బందిని 24 గంటలు పర్యవేక్షించేలా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రభుత్వం త్రాగునీటి కొరకు మాత్రమే నీటిని విడుదల చేసిందని రైతులు బోర్లా ద్వారా నీటిని వినియోగించవద్దని కలెక్టర్ రైతులకు విజ్ఞప్తి చేశారు. పెన్ పహాడ్ పరిసర ప్రాంతాలలో బోర్లా వినియోగం చేయకుండా బోర్లకు కరెంట్ కనెక్షన్స్ తొలగించడం జరిగిందని బుధవారం సాయంత్రం యధావిధిగా కరెంట్ కనెక్షన్స్ తిరిగి ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు.



# జేరిపేటి జైపాల్ కు సన్మానం

■ **పాల్గొన్న చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**ఎంబీసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్ ను వారి నివాసంలో చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి,శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ బుధవారం స్వయంగా ఆయన్ను కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,చేవెళ్ల ఎంపీ. అభ్యర్థి గెలిపించేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేసి ఘన విజయాన్ని సాధించుకునేందుకు ముందుకు వెళదామని నాయకుడు కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు ,మైనారిటీ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎన్ఎస్ యుఐ డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో అన్ని చెరువులు, కుంటలు నింపాలి

**కోదాడ, విశాలభారతి:** ఉమ్మడి నల్గొండ, ఖమ్మం జిల్లాలలో త్రాగునీటి కోసం సాగర్ నీటిని విడుదల చేసిన అధికారులు నల్లగొండ, సూర్యాపేట జిల్లాలలో కాలువకు అనుబంధంగా ఉన్న తూములను మూసివేస్తూ, కాల్వపై ఉన్న కరెంటు మోటార్లను తొలగిస్తూ కేవలం ఖమ్మం జిల్లా పాలేరుకు నీటిని తరలించడం న్యాయం కాదని తెలుగు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు విమర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తూములు తెరిస్తే కేసులు పెడతామని అధికారులు బెదిరింపు ధోరణిలో హెచ్చరించడం సమంజసం కాదని చెప్పారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఉన్న కుంటలు, చెరువులను కూడా లిఫ్ట్ ల ద్వారా నింపి త్రాగునీటి సమస్య పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నదని అన్నారు. సాగర్ కాలువ ఒక్క జిల్లాకే పరిమితమైనది కాదని చెప్పారు. గతంలో రైతులపై కేసులు పెట్టి సాగర్ నీటిని పాలేరుకు తీసుకెళ్లిన విషయాన్ని ప్రజలు మర్చిపోలేదని, అధికారుల తీరు ప్రాంతీయ తత్వాన్ని రెచ్చగొట్టే విధంగా ఉన్నదని ఆరోపించారు. సాగర్ ఎడమ కాలువపై ఉన్న ఎత్తిపోతల ద్వారా అన్ని కుంటలు, చెరువులను నింపి ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజల త్రాగునీటి సమస్యను పరిష్కారం చేయాలని ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజాప్రతినిధులను, ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు.



# ఇఫ్తార్ విందులు మాత సామరస్యానికి ప్రతీక

- **మాజీ మంత్రి షబ్బీర్ అలీ**

**శేరిలింగంపల్లి,విశాల భారతి**: శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం నియోజకవర్గ పరిధిలోని మాదాపూర్ డివిజన్ ఫ్రెండ్స్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ,ఓ.బీసీ, మైనార్టీ శాఖల ప్రధాన సలహాదారులు,మాజీ మంత్రి ముహమ్మద్ షబ్బీర్ అలీ,చేవెళ్ల ఎంపీ డాక్టర్.జి.రంజిత్‌రెడ్డి, ఎంబీసి డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ జేరిపేటి జైపాల్ లు హాజరయ్యారు. ఈ మేరకు ప్రత్యేక ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులకు ఖర్జూరా పండ్లను తినిపించి ఉపవాస దీక్షలను విరమింపజేశారు.తర్వాత నేతలంతా కలిసి సహపంక్తిలో వారితో కలిసి భోజనం చేశారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ 40 రోజుల పాటు అతి పవిత్రమైన ఉపవాస దీక్షలతో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు చేసి అల్లాహ్ ధ్యానంలో ఆధ్యాత్మిక చింతనలో ఉంటారన్నారు.వారికి ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఇఫ్తార్ విందుల ఏర్పాటు వల్ల మత సామరస్యం పెంపొందడం తో పాటు దైవ చింతన, ప్రార్థనల పట్ల ఆసక్తి కలుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నేడు మత సామరస్యానికి,గంగా జమున తహజీబ్‌కు వేదికగా నిలిచిందని ఈ సందర్భంగా తెలిపారు. సర్వ మతాల సంప్రదాయాలకు ఆచార వ్యవహారాలకు ప్రాధాన్యతనిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గౌరవిస్తోందని, ముస్లిం మైనారిటీల అభివృద్ధి సంక్షేమం కోసం పలు పథకాలను సీఎం రేవంత్ రెడ్డి అమలుపరుస్తున్నట్లు చెప్పారు.లౌకికవాదాన్ని కాపాడటంలో రాష్ట్ర ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు..





# కలిసి పని చేయండి..మెదక్ లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

- **ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**
- **మెదక్ పార్లమెంట్ సమీక్ష సమావేశం**

**పటాన్ చెరు,విశాలభారతి:** వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ పార్లమెంటులో కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా కలిసి పని చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం హైదరాబాదులోని జూబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి నివాసంలో మెదక్ పార్లమెంట్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రులు దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ, ఎమ్మెల్యే రోహిత్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుతో పాటు మెదక్ పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గల ఇంచార్జిలు కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మహానేత ఇందిరాగాంధీ ప్రాతినిధ్యం వహించిన మెదక్ పార్లమెంట్ స్థానం మనకు ప్రతిష్టాత్మకమని, ఈ స్థానంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని కోరారు. పార్టీ శ్రేణులు కలిసికట్టుగా పనిచేసి మెదక్ సీటును కాంగ్రెస్ ఖాతాలో వేసుకునే విధంగా కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల అమలుతో ప్రజలలో పార్టీ పట్ల నమ్మకం పెరిగిందని, ప్రచారంలో మన పథకాలే ప్రచారస్త్రాలుగా వినియోగించుకొని విజయం సాధించడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. మెదక్ పార్లమెంటు పరిధిలోని ఎమ్మెల్యేలతో పాటు మాజీ ఎమ్మెల్యేలు నియోజకవర్గ ఇంచార్జిలు ఎప్పటికప్పుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ ప్రజలను చైతన్యవంతం చేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటేసేలా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిఎస్ఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, పటాన్ చెరు, నర్సాపూర్, దుబ్బాక, సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జిలు కాట శ్రీనివాస్ గౌడ్, రాజిరెడ్డి, చెరుకు శ్రీనివాస్ రెడ్డి ,పూజాల హరికృష్ణ, నాయకులు ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల్లో ప్రజల భాగస్వామ్యం కోసం ప్రత్యేక కార్యాచరణ

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** ఎన్నికల్లో ప్రజల భాగస్వామ్యం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టినట్టు తుర్కయంజాల్ మున్సిపల్ కమీషనర్ సత్యనారాయణ రెడ్డి తెలిపారు. తుర్కయంజల్ మునిసిపాలిటీ పరిధిలోని ప్రజలను ఎన్నికల్లో భాగస్వామ్యం చేసి, వారిలో అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా స్థానిక డాల్ఫిన్ చాక్లెట్ కంపెనీలో ప్రత్యేకంగా క్రమబద్ధమైన ఓటర్ల విద్య ఎన్నికల భాగస్వామ్యం (SVEEP) పేరిట సదస్సు నిర్వహించారు. ఈ సందర్బంగా ఓటింగ్ ప్రాముఖ్యతను కమిషనర్ సత్యనారాయణ రెడ్డి వివరించారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఓటు వేయడం, అర్హులైన ప్రతి ఓటరు పోలింగ్ లో పాల్గొనేలా ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాల్ఫిన్ చాక్లెట్ కంపెనీ మేనేజర్ మజీద్, మున్సిపల్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి, ఈఈ హరీష్, మెప్మా టిఎంసి మంజుల, ఆపరేటర్ ప్రవీణ్, బిల్ కలెక్టర్ ఎల్లయ్య, మల్లేష్, అర్చన, నాగరాజ్, జవాన్ దాస్, మధు, శివ, కార్తీక్, అఖిల్, శివ తదితరులు పాల్గొన్నారు.




# ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి

- **ముమ్మా రెడ్డి ప్రేమ్ కుమార్**

**కూకట్ పల్లి, విశాలభారతి:** ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి ని పురస్కరించుకుని కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు కాలనీ 5 వ ఫేస్ జనసేన పార్టీ కార్యాలయంలో కూకట్ పల్లి నియోజక వర్గ జనసేన కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మా రెడ్డి ప్రేమ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి ప్రతి సంవత్సరం ఏప్రిల్ 3 న, రాతా యోధుడు రాజు యుద్ధ భూమిలో శౌర్య సాహసాలకు గుర్తుగా జరుపుకుంటారన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ నైపుణ్యం కలిగిన నాయకుడు మరియు వీర యోధుడని, అతను గెరిల్లా యుద్ధంలో నిపుణుడు మరియు రహస్య సైనిక కార్యకలాపాలను ప్లాన్ చేశాడని, అతని రహస్య యుద్ధం కారణంగా అతన్ని తరచుగా పర్వత ఎలుకని పిలుస్తారన్నారు. శివాజీ మహారాజ్‌కి రామాయణం మరియు మహాభారతం గురించి చాలా తెలుసునని, ఆసక్తిగల పాఠకుడు, అతను ఎటువంటి అధికారిక పాఠశాల విద్యకు హాజరు కాలేదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్, కలిగినేడి ప్రసాద్, షణ్ముఖ, పసుపులేటి ప్రసాద్, అన్నపరెడ్డి వెంకటస్వామి, పులగం సుబ్బు , రామరాజు , దామోదర్ , మధుసూదన్ రెడ్డి , ఎర్ర రఘు , నాగబాబు , దుర్గా ప్రసాద్ , సురేష్ , సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మైలారం కీర్తికి డాక్టరేట్



**సికింద్రాబాద్, విశాలభారతి:** ఉస్మానియా విశ్వవిద్యాలయం సైన్సు కళాశాల బోటని విభాగంలో ( వృక్షం శాస్త్రం ), ప్రో.ఎ. సబితా రాణి పర్యవేక్షణ ( గైడ్ షిప్ ) లో "ఇన్విట్రో కల్చర్ అండ్ పైటోకెమికల్ ప్రొఫైలింగ్ ఆఫ్ ఓపర్క్యూలిన టూర్పెతం (ఎల్ .) సిల్వ మాన్ సో " అనే అంశంపై తన పరిశోధన గ్రంథాన్ని సమర్పించటం తో మైలారం కీర్తి కి ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రధానం చేశారు.ఈ మేరకు ఓయూ పరీక్షల విభాగం వారు ఒక ప్రకటనలో ప్రకటించారు. డా.కీర్తి ప్రస్తుతం కామారెడ్డి లో గల తెలంగాణ స్టేట్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మహిళ డిగ్రీ కళశాలలో ఆమె ప్రస్తుతం బోటని లెచ్చరర్ గా పనిచేస్తున్నారు. తన పరిశోధన విజయవంతం గా పూర్తి చేయడానికి తోడ్పాటు ,సహకారాన్ని అందించిన గైడ్ ప్రో.ఎ. సబిత రాణి, మరియు తన తల్లిదండ్రులైన యం.పరశురాం, అనురాధ భర్త డా.గుంతేటి. సుధాకర్ రావు ల ప్రోత్సాహం, తోడ్పాటు తోనే పీహెచ్డీ పూర్తి చేసినట్లు డా.కీర్తి చెప్పారు. ఈ సందర్భంగా ఆమె ను విభాగం ప్రొపెసర్స్, సహ పీహెచ్డీ విద్యార్థులు, కుటుంభ సభ్యులు అభినందిస్తు శుభాకాంక్షలు తెలియజేశారు.

# వేసవిలో భూగర్భ జలాలను తోడేసున్న వారిపై చర్యలు తీసుకోవాలి

- **ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



**కూకట్ పల్లి,విశాలభారతి:** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలో అల్లాపూర్ డివిజన్ లోని సఫ్దర్ నగర్, రాజీవ్ గాంధీ నగర్ లలో భూగర్భ జలాలు ఇంకిపోవడంతో స్థానిక ప్రజల ఇచ్చిన పిర్యాదు మేరకు బుధవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు ఆయా ప్రాంతాలలో పర్యటించి పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొందరు అక్రమంగా చెరువుల పరిధుల్లో బోర్లు వేస్తూ భూగర్భ జలాలను జలగల్లా పీల్చేస్తున్న వారిపై ప్రభుత్వం చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని, సంబందిత అధికారులు అక్రమంగా వేసిన బోర్లను తొలగించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులను కోరారు. ఈ సందర్భంగా కొందరు వ్యక్తులు కామునిచెరువు కట్ట ఆనుని వెలసిన ఇళ్లలో ఇష్టారాజ్యంగా మూడు, నుండి నాలుగు బోర్లు వేసుకుని ట్యాంకర్లు, టాటా ఏసీ వాహనాల ద్వారా అక్రమంగా నీటిని విక్రయిస్తున్న వారి ఆగడాలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చి అక్రమంగా వేసిన బోర్లను ఎమ్మెల్యేకు చూపించారు. ఎమ్మెల్యే రాకను గమనించిన ఆక్రమ నీటి విక్రయదారులు వారి ఇళ్లు, ఫటర్లకు తాళాలు వసుకుని అక్కడినుంచి వెళ్లిపోయారు. దీంతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జోనల్ కమిషనర్, ఎమ్మార్వో ఇరిగేషన్, పోలీసు అధికార్లకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. అక్రమంగా బోర్లు వేయడమే కాకుండా నీటిని విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అక్రమ బోర్లను వెంటనే తొలగించాలని సూచించారు. కాముని చెరువు, సున్నం చెరువు పరిధిలోని అక్రమ బోర్లను తొలగించకపోతే స్థానికులతో కలిసి ధర్నా నిర్వహిస్తానని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సబేహా గౌసుద్దీన్, మహ్మద్ గౌసుద్దీన్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు

# బి.ఎస్.పి సంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా శశికాంత్ గిర్కల




**జహీరాబాద్,విశాలభారతి;** బహుజన్ సమాజ్ పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా బంగ్లా మీర్జాపూర్ గ్రామానికి చెందిన నవ యువ నాయకులు శశికాంత్ గిర్కలని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మంద ప్రభాకర్ నియమించారు. ఈ సందర్భంగా శశికాంత్ గిర్కల మాట్లాడుతూ, త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ మరియు మెదక్ పార్లమెంట్ అభ్యర్తుల గెలుపునకు సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసి కలిసికట్టుగా కృషి చేస్తామని తెలిపారు. నియోజకవర్గ, పట్టణ, మండల, గ్రామ స్థాయిలో పూర్తిగా కమిటీలు ఏర్పాటు చేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. తన పైన నమ్మకంతో జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన సెంట్రల్ కోఆర్డినేటర్ మంతపురం బాలన్నా, రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ గొల్ల గార్లకు కృతజ్ఞతలు తెలిపారు. బిఎస్పి జిల్లా అధ్యక్షులగా నియమితులైన శశికాంత్ గిర్కలను జిల్లాలోని ముఖ్య నాయకులు అందరు అభినందించారు.



# సమగ్ర పుస్తక పఠనం ద్వారానే రచనలు సాధ్యం

- **సోషియాలజిస్ట్, మాజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చింతా గణేష్**
- **"పంచాయతీరాజ్ సిస్టం"పై పుస్తకం విడుదల**

**సికింద్రాబాద్, విశాలభారతి:** సమగ్ర పుస్తక పఠనంతో పాటు క్షేత్ర పర్యటనతో వచ్చే దత్తాంశ సేకరణ ద్వారానే రీసెర్చ్ బుక్స్ అండ్ రీసెర్చ్ ఆర్టికల్స్ రాయడం సులభం అవుతుందని ప్రముఖ సోషియాలజిస్ట్, మాజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చింతా గణేష్ అన్నారు.బుధవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల లో ఓయూ సీనియర్ రీసెర్చ్ ఫెల్లో కత్తెరసాల శ్రీనివాస్ రచించిన " ఏ హిస్టరీ ఆఫ్ పంచాయతీ రాజ్ ఇనిస్టిట్యూషన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ ఇన్ ఇండియా" పుస్తకాన్ని ప్రొఫెసర్ చింతా గణేష్ తో పాటు ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. కుతాడి అర్జున్ రావు, ఓయూ సోషియాలజీ హెడ్ ప్రో. పి. విష్ణు దేవ్, ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామ్ బీనవేని షెఫర్డ్, సోషల్ వర్క్ డిపార్ట్ మెంట్ చైర్మన్ డాక్టర్ టి .శ్రీధర్ లు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రొ. చింతా గణేష్ మాట్లాడుతూ. ఈ పుస్తకం అకడమిక్స్ పరంగానే కాకుండా పోటీ పరీక్షలకు సైతం ఉపయుక్తంగా ఉందని వివరించారు. కొన్ని అంశాలను ఈ పుస్తకంలో చేర్చి రానున్న ఎడిషన్ లో ప్రచురించాలని రచయితకు ఆయన సూచించారు. గౌరవ అతిథిగా హాజరైన ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. కుతాడి అర్జున్ రావు మాట్లాడుతూ. రీసెర్చ్ బుక్స్ రాసి పబ్లిష్ చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ పుస్తకములో విలువైన మెటీరియల్ ఉందని ఆయన చెప్పారు. ఓయూ సోషియాలజీ హెడ్ ప్రొ. పి. విష్ణుదేవ్ మాట్లాడుతూ. పంచాయత్ రాజ్ వ్యవస్థ గతం గురించే కాకుండా నేటి నిజాలను కూడా రచయిత తెలియజేశారని పేర్కొన్నారు. ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామ్ భీనవేని షఫర్డ్ మాట్లాడుతూ. పరిశోధన వ్యాసాలను విద్యార్థి దశలోనే రాయడం ప్రాక్టీస్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓయూ సోషల్ వర్క్ డిపార్ట్ మెంట్ బి ఓ ఎస్ చైర్మన్ డాక్టర్ శ్రీధర్, నిజాం కళాశాల సోషియాలజీ డిపార్ట్ మెంట్ ఫ్యాకల్టీ మెంబర్స్ డాక్టర్ డి .తిరుపతి, డాక్టర్ సిహెచ్ పరంధాములు, ఓయూ సీనియర్ రీసెర్చ్ ఫెలోస్ వడ్లకొండ దివ్య, దీకొండ శాలిని, నిత్యానంద్, డాక్టర్ ధరావత్ కోట,విద్యార్థి నాయకులు ఉదయ్, రీసెర్చ్ స్కాలర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.



# రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

- **ఎమ్మెల్యే మధవరం కృష్ణారావు**

**కూకట్ పల్లి,విశాలభారతి:** కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలిపే లక్ష్యంగా బాలానగర్ డివిజన్లోని ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి ని పరిచయం చేస్తూ కూకట్ పల్లి నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీతో బిఆర్ఎస్ ఎంపీని గెలిపించుకుందామని నియోజకవర్గం లో వేలది కోట్లతో బిఆర్ఎస్ పార్టీ హయంలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ కూకట్ పల్లి నియోజకవర్గాన్ని గతంలో ఎంతో అభివృద్ధి చేశారని, దశాబ్దాల కల బాలానగర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని అనతి కాలంలోనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చిన ఘనత ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వాకే దక్కిందని గుర్తు చేశారు. అంతేకా కుండా మురుగునీటి వ్యవస్థను శుద్ధి చేయడానికి ఎస్ టి పి ప్లాంట్ల నిర్మాణం చేపట్టామని చేసిన అభివృద్ధికి ఓట్లు వేసి బి ఆర్ ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని అత్యధిక మెజారిటీ ఇవ్వాలని కృష్ణారావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండా

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజల సమస్యలే ప్రధాన ఎజెండాగా పనిచేస్తామని కమిషనర్ సత్యనారాయణ రెడ్డి తెలిపారు. చైర్ పర్సన్ అనురాధ రాంరెడ్డి ఆదేశాలతో రాగన్నగూడ వార్డు కార్యాలయంలో మున్సిపల్ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ వార్డుల్లో సమస్యలను పరిష్కరించేందుకు తమవంతుగా కృషి చేయాలన్నారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పించుటకు, అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలన్నారు. వార్డుల్లో ఆస్తి పన్ను, వ్యాపార లైసెన్స్ లు 100% వసూలుతోనే మున్సిపల్ అభివృద్ధి సాధ్యమన్నారు. వేసవిలో తాగునీటి సమస్య రాకుండా HMWS అధికారులతో ప్రతినిత్యం సమన్వయం చేసుకోవాలన్నారు. చిన్న చిన్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని, ప్రజలను కార్యాలయం చుట్టూ తిప్పవద్దన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అన్నీ ఆన్ లైన్ సేవలను వినియోగించుకుంటే, సమస్యల పరిష్కారం సులభమవుతుందని అన్నారు. ప్రభుత్వ స్థలాల రక్షణ, పార్కు స్థలాల రక్షణ, హరితహారం కార్యక్రమంలో 100 శాతం చెట్ల రక్షణ అందరి బాధ్యతన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ మల్లిఖార్జున్, శానిటరీ ఇన్ స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఈఈ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇంటర్ కాలేజ్ కల్చరల్ పోటీలు

- **హుషారుగా పాల్గొన్న విద్యార్థులు.**
- **అలరించిన నృత్యా పోటీలు**
- **సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న 168 కాలేజీలు,1158 మంది విద్యార్థులు.**

**సికింద్రాబాద్, విశాలభారతి**: విద్యార్థులు విద్యాలో క్రీడల్లో సాంస్కృతిక కార్యక్రమాలల్లో పాల్గొన్నాలని ఓయూ వీసీ ప్రో.రవీందర్ , రిజిస్ట్రార్ ప్రో. పి.లక్ష్మి నారాయణ లు విద్యార్థులకు సూచించారు. బుధవారం ఓయూ ఠాగూర్ ఆడిటోరియంలో ఉస్మాని విశ్వవిద్యాలయం ఆఫీస్ ఆఫ్ డీన్ స్టూడెంట్స్ అఫైర్స్ వారి ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న ఉస్మాని విశ్వవిద్యాలయం ఓయూ ఇంటర్ కాలేజేట్ కల్చరల్ కాంపిటీషన్స్ 2023 24 పోటీలు వీసీ , రిజిస్ట్రార్ లు ప్రారంభించారు. కార్యక్రమంలో వారు మాట్లాడుతూ. విద్యార్థులు ఇలాంటి వేదికల పై సత్తా చాటికొని రాణించాలని సూచించారు. డీన్ స్టూడెంట్ అఫైర్స్ మరియు కార్యక్రమ కన్వీనర్ ప్రొఫెసర్ బి. రాజేందర్ నాయక్ మాట్లాడుతూ. ఓయూ క్యాంపస్, కాన్స్టె ఁట్ , అప్లియేషన్ కళాశాలాలకు సంబంధించిన యూజీ మరియు పీజీ అభ్యసిస్తున్న 1158 మంది విద్యార్థిని, విద్యార్థులు 168 కళాశాలాలకు చెందిన విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనరని ప్రొ. బి రాజేందర్ నాయక్ చెప్పారు.

**అలరించిన నృత్యాలు..**




**ఉల్లాసంగా ఉత్సహంగా పాల్గొన్న విద్యార్థులు.**

**డ్యాన్స్ (నృత్యాలు)**

క్లాసికల్ డాన్స్ , గ్రూపు ఫోక్ డాన్స్ , గ్రూప్ ట్రైబల్ డాన్స్, గ్రూప్ ప్యాట్రియటిక్, గ్రూప్ వేస్ట్రన్, పోటీలు ఓయూ ఠాగూర్ మరియు ఇంజనీరింగ్ కళాశాల ఈసిఈ ఆడిటోరియం లో వేరు వేరుగా నిర్వహించారు. పాటల పోటీల్లో భాగంగా గ్రూప్ సాంగ్స్ ఇండియన్ , గ్రూప్ సాంగ్స్ వెస్ట్రన్ , గ్రూప్ సాంగ్స్ ఫోక్ , మరియు ఏకపాత్రాభినయం ఉపన్యాస పోటీలు పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని సత్తా చాటారు.

ఈ కార్యక్రమంలో ఓఎస్డీ ప్రో.రెడ్యా నాయక్, ఇంజనీరింగ్ కళాశాల, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రో.అర్జున్ రావు, ప్రో.చంద్రశేఖర్ , సీనియర్ ప్రొఫెసర్ మాజీ హెడ్ ప్రొఫెసర్ డి సూర్య ధనుంజయ్,హిస్టరీ విభాగం హెడ్ ప్రో.లావణ్య, యూత్ వెల్ఫేర్ ఆఫీసర్ ప్రొఫెసర్ కె కృష్ణ చైతన్య యూత్ వెల్ఫేర్ ఆఫీసర్ మరియు హెడ్ ప్రొఫెసర్ ఎం. మాధవి,ఆఫీస్ ఉద్యోగులు సూరజ్, మధు , ప్రేమ్ కుమార్ అధ్యపకులు , విద్యార్థులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సినిమా
www.vishalabharati.com
epaper:vishalabharathi.com
10
గురువారం,
04.04. 2023
హైదరాబాద్
vishalabharathi Telugu Daily



## ఈ సమ్మర్ కు మీ ఫ్యామిలీస్ కు మేము ఇస్తున్న గిఫ్ట్

**హీరో విజయ్ దేవరకొండ**

స్టార్ హీరో విజయ్ దేవరకొండ, సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ దిల్ రాజు, టాలెంటెడ్ డైరెక్టర్ పరశురామ్ పెట్ల కాంబినేషన్ లో రూపొందిన "ఫ్యామిలీ స్టార్" సినిమా ప్రీ రిలీజ్ ఫంక్షన్ ఘనంగా జరిగింది. దూలపల్లి మైసమ్మగూడలోని నరసింహారెడ్డి ఇంజినీరింగ్ కాలేజ్ ప్రాంగణంలో నిర్వహించిన ఈ ప్రీ రిలీజ్ వేడుకలకు పెద్ద సంఖ్యలో స్టూడెంట్స్, విజయ్ ఫ్యాన్స్ హాజరయ్యారు. ఏప్రిల్ 5న వరల్డ్ వైడ్ గా థియేట్రికల్ రిలీజ్ కు వస్తున్న "ఫ్యామిలీ స్టార్" సినిమా ఘన విజయం సాధిస్తుందనే నమ్మకాన్ని మూవీ టీమ్ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హీరో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ .. తెలుగు ఆడియెన్స్ అందరికీ, నా ఫ్యాన్స్ కు, ఇక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్యూ, లవ్ యూ. ఆరేళ్ల కిందట నా కెరీర్ లో బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ గీత గోవిందం ఇదే డైరెక్టర్ తో చేశాను. ఆ రోజులు వేరు. కొత్తగా ఇండస్ట్రీకి వచ్చి వరుసగా సూపర్ హిట్స్ ఇస్తున్నాడని నా గురించి మాట్లాడుకున్నారు. నా మొదటి సినిమా పెళ్లి చూపులు టైమ్ లో మీ గురించి మీరు వినాలని అనుకుంటున్న పెద్ద గాసిప్ ఏంటని అడిగితే నా సినిమా వంద కోట్ల రూపాయలు వసూళు చేసినట్లు న్యూస్ చూడాలి అన్నాను. అది నా బిగ్గెస్ట్ డ్రీమ్ అప్పటికి. ఆ డ్రీమ్ నా నాలుగో సినిమాకే నిజమైంది. గీత గోవిందం వంద కోట్ల రూపాయల వసూళ్లు చేసింది. నా జర్నీలో ఫ్యామిలీ స్టార్ ఒక ఇంపార్టెంట్ స్టాప్. పరశురామ్ నాకు ఈ కథ చెప్పినప్పుడు మా నాన్న గుర్తుకువచ్చాడు. మాకు కష్టాలు తెలియకుండా కష్టపడ్డారు నాన్న. ఆయన మా ఫ్యామిలీ స్టార్. యూకే వెళ్లి మా అందరికీ సపోర్ట్ గా నిలిచిన మామయ్య, తమ్ముడిని యూఎస్ పంపేందుకు హెల్ప్ చేసిన మా దుబాయ్ అన్నయ్య, పెద్దమ్మ..ఇలా ఫ్యామిలీలోని చాలా మంది గుర్తుకువచ్చి ఈ సినిమా చేసేందుకు ఒప్పుకున్నాను. ప్రతి ఫ్యామిలీలో స్టార్ ఉంటాడు. ఆ స్టార్ ఫ్యామిలీ స్టార్. ఫ్యామిలీ స్టార్ లాంటి సినిమా నాకు దక్కడం, ఆ సినిమాను మీ ముందుకు నా ద్వారా తీసుకురావడం ఒక బ్లెస్సింగ్ లా భావిస్తున్నా. ఈ సినిమాలో నా పర్ ఫార్మెన్స్ నెక్ట్ లెవెల్ అని డైరెక్టర్ చెప్పారు. కానీ నేను చేసిన పర్ ఫార్మెన్స్ కు మొత్తం క్రెడిట్ పరశురామ్ కే ఇవ్వాలి. ఫ్యామిలీ స్టార్ ఫ్యామిలీకి హెడ్ మా దిల్ రాజు గారు. ఆయన ఈ సినిమా కోసం పోస్ట్ ప్రొడక్షన్స్ వర్క్స్, రిలీజ్ వర్క్స్ తో పాటు ప్రమోషన్ లో మాతో అలుపులేకుండా తిరుగుతున్నారు. మాతో డ్యాన్సులు చేస్తున్నారు. అలాగే ఈ సినిమాకు హార్ట్ అండ్ సోల్ పరశురామ్ గారు. ఆయన లేకుంటే ఈ సినిమానే లేదు. ఈ సినిమాకు ఎన్ని అవార్డ్స్ వచ్చినా ఆ క్రెడిట్ అంతా పరశురామ్ దే. ఈ సమ్మర్ కు మా టీమ్ నుంచి మీకు ఇస్తున్న చిన్న గిఫ్ట్ ఫ్యామిలీ స్టార్. మీ ఫ్యామిలీస్ తో కలిసి చూసి ఎంజాయ్ చేయండి. అన్నారు.



## తారక్, విశ్వక్, టిల్లు.. ఇది నెక్స్ట్ లెవెల్!

టాలీవుడ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ కు మోస్ట్ టాలెంటెడ్ హీరో, మాస్ కా దాస్ విశ్వక్ సేన్ మంచి ఫ్యాన్ అనే విషయం అందరికీ తెలిసిందే. తారక్ కు చిన్నప్పటి నుంచే వీరాభిమాని అయిన విశ్వక్ సేన్.. తెలుగు ఇండస్ట్రీలో వరుస చిత్రాలతో స్టార్ ఇమేజ్ ను సంపాదించుకుంటూ దూసుకెళ్తున్నారు. ప్రస్తుతం చేతి నిండా సినిమాలతో బిజీగా ఉన్నారు. ఇటీవల గామితో వచ్చి హిట్ కొట్టారు. అయితే కొరటాల శివ డైరెక్షన్ లో ఎన్టీఆర్ దేవర సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. రెండు భాగాలుగా తెరకెక్కుతున్న ఈ మూవీ ఫస్ట్ పార్ట్ అక్టోబర్ 10వ తేదీన విడుదల అవ్వనుంది. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. వీలైనంత త్వరగా షూటింగ్ కంప్లీట్ చేసి పోస్ట్ ప్రొడక్షన్ పనులు చేయాలని చూస్తున్నారు కొరటాల శివ. తాజాగా ఈ మూవీపై విశ్వక్ సేన్ ఇంట్రెస్టింగ్ పోస్ట్ పెట్టారు. తారక్ తో దిగిన పిక్ కూడా షేర్ చేశారు. ఇద్దరూ యాక్టివ్ గా కనిపిస్తూ ఆత్మీయంగా హగ్ చేసుకున్నారు. "ఫర్ ఎవర్ లవ్ యూ ఎన్టీఆర్ అన్నా. దేవర మూవీ మ్యూజిక్ ఉందమ్మా నెక్స్ట్ లెవెల్. ఈ సినిమా ఆల్బమ్ అందరినీ పాటలతో చంపేస్తుంది. ఎన్టీఆర్, అనిరుధ్ ఆన్ ఫుల్ ఫైర్" అంటూ విశ్వక్ సేన్ పోస్ట్ పెట్టారు. ఇక విశ్వక్ పోస్ట్ చూసిన తారక్ ఫ్యాన్స్.. ఖుషీ అవుతున్నారు. దేవర మూవీకి అనిరుధ్ కేక పుట్టించే మ్యూజిక్ తో పాటు బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ఇచ్చి ఉంటారని అంటున్నారు. అనిరుధ్ కూడా ఈ మూవీ బీజీఎం వేరే లెవెల్ లో ఉంటుందని ఇది వరకే చెప్పారు. Also Read - ఎన్టీఆర్ ఒప్పుకునే దాకా నిరాహార దీక్ష చేస్తా..! ఇక విశ్వక్ తర్వాత స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ కూడా క్రేజీ పోస్ట్ పెట్టారు. ఎన్టీఆర్ తో తీసుకున్న పిక్ పోస్ట్ చేసి బిగ్ సర్ ప్రైజ్ అంటూ క్యాప్షన్ ఇచ్చారు. విశ్వక్ సేన్ కూడా టిల్లు స్క్వేర్ రూ.100 కోట్ల దిశగా దూసుకెళ్లడంతో ఆ మూవీ టీమ్ కు విష్ చేశారు. నిర్మాత నాగ వంశీ, సిద్ధు, ఎన్టీఆర్ తో దిగిన సెల్ఫీని పోస్ట్ చేశారు. వాట్ ఏ నైట్ అంటూ క్యాప్షన్ ఇచ్చారు. నాగ వంశీ డీసెంట్ లుక్ లో ఉండగా.. ముగ్గురు హీరోలు తమ లుక్స్ తో మాత్రం అదరగొట్టారు. అయితే విశ్వక్ సేన్, సిద్ధు, నాగ వంశీ ముగ్గురూ కలిసి ఎన్టీఆర్ ను మంగళవారం రాత్రి కలిసినట్లు తెలుస్తోంది. వీరి ముగ్గురికి తారక్ స్పెషల్ పార్టీ ఇచ్చినట్లు సమాచారం. ఆ ఫోటోలనే సిద్ధు, విశ్వక్ సేన్ సోషల్ మీడియాలో షేర్ చేశారట. ప్రస్తుతం ఈ పిక్స్.. నెట్టింట తెగ చక్కర్లు కొడుతున్నాయి. ఈ ముగ్గురు హీరోలతో నాగ వంశీ ఒక మల్టీ స్టారర్ ప్లాన్ చేస్తే అద్భుతం అంటూ కామెంట్స్ పెడుతున్నారు నెటిజన్లు. ఫ్యూచర్ లో అది జరుగుతుందో లేదో చూడాలి మరి. ఇక సితార ఎంటర్టైన్మెంట్ లో విశ్వక్ సేన్ గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి అనే సినిమా చేస్తున్న విషయం తెలిసిందే.

## త్రినాధరావు నక్కిన నేరేటివ్స్ ప్రొడక్షన్ నెం.2 గ్రాండ్‌గా లాంచ్



స్టార్ డైరెక్టర్ త్రినాధ రావు నక్కిన హిలేరియస్ ఎంటర్ టైనర్స్ తీయడంలో దిట్ట, తన గత చిత్రం 'ధమాకా'తో కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్‌ను అందించిన ఆయన తన బ్యానర్ నక్కిన నేరేటివ్స్‌లో ప్రొడక్షన్ నెం 2ను అనౌన్స్ చేశారు. ఆంధ్రా బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో విక్రమ్ సహిదేవ్ లగడపాటి హీరోగా నటిస్తుండగా, వంశీ కృష్ణ మళ్ల దర్శకత్వం వహిస్తున్నారు. ఎన్.వి.ఎస్.ఎస్. సురేష్ సహ నిర్మాత. బ్లాక్‌బస్టర్ సినిమా చూపిస్తా మావ తర్వాత త్రినాధరావు నక్కిన మరో అద్భుతమైన కథను రాశారు. పలు సినిమాల్లో చైల్డ్ ఆర్టిస్ట్‌గా కనిపించిన విక్రమ్ సహిదేవ్ లగడపాటి హీరోగా కూడా తన సత్తాను నిరూపించుకోకున్నారు. ఈ సినిమా ఈరోజు గ్రాండ్ గా లాంచింగ్ వేడుకను జరుపుకుంది. త్రినాధరావు,నాయుడు దర్శకుడికి స్క్రిప్ట్‌ను అందజేశారు. ముహూర్తం షాట్ కు సందీప్ కిషన్ క్లాప్ కొట్టగా, శరత్ మరార్ కెమెరా స్విచాన్ చేశారు. సుమంత్ తొలి షాట్‌కి గౌరవ దర్శకత్వం వహించారు. సూపర్ హిట్ ఫ్రాంచైజీ దృశ్యం చిత్రంలో వెంకటేష్ కుమార్తెగా కనిపించిన ఎస్తేర్ అనిల్, విక్రమ్ సహిదేవ్ లగడపాటి సరసన హీరోయిన్ గా నటిస్తుండగా, తారక్ పొన్నప్ప కీలక పాత్రలో కనిపించనున్నారు. మూవీ లాంచింగ్ ఈవెంట్ లో నిర్మాత త్రినాధరావు నక్కిన మాట్లాడుతూ.. ఈ చిత్రం నక్కిన నేరేటివ్స్ ప్రొడక్షన్ నెం.2. దీనికి టైటిల్ ఖరారు చేశాం. త్వరలోనే ప్రకటిస్తాం. నేను చాలా స్ట్రగుల్ అయి ఈ స్థాయికి వచ్చాను. నాలాగే ఎంతోమంది స్ట్రగుల్ అవుతుంటారు. వాలందరికీ నా శక్తికి తగ్గ ఫ్లాట్ ఫాం ఏర్పాటు చేయాలని అనుకున్నాను. దీనికి నా స్నేహితులు, మిత్రులు సపోర్ట్ తో నక్కిన నేరేటివ్స్ నిర్మాణ సంస్థని స్థాపించాను. సినిమా చూపిస్తా మామ వరకూ నేనే కథలు రాసేవాడిని. తర్వాత రాయలేదు. నేను లోకల్, హలో గురు ప్రేమకోసమే, ధమాకా మా ప్రసన్న రాశారు. ఐతే ఈ సినిమా కోసం మళ్ళీ కథ రాశాను. ఇది కల్ట్ లవ్ స్టొరీ. టౌన్ లో జరిగే అందమైన ప్రేమకథ. ఇందులో విలన్ పాత్ర కూడా చాలా కీలకమైనది. కథ అద్భుతంగా వచ్చింది. నాతో పాటు నరేష్ , ఉదయ్ భాగవతుల స్క్రీన్ ప్లేలో, నరేష్ , రాజేంద్ర ప్రసాద్ డైలాగ్స్ లో పని చేశారు. దర్శకుడు వంశీ సినిమా కోసం చాలా కష్టపడుతున్నాడు. ఇందులో విక్రమ్ పాత్ర అదిరిపోతుంది. విక్రమ్ కి జోడిగా ఎస్తర్ చేస్తున్నారు. తనలో చాలా ప్రతిభ వుంది. పొన్నప్ప మరో కీలకమైన పాత్రలో కనిపిస్తారు. దేవ్ జాంద్ అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. చాలా డిఫరెంట్ గా వుంటుంది. ప్రముఖ సాంకేతిక నిపుణులతో సినిమాని చాలా గ్రాండ్ గా నిర్మిస్తున్నాం. దర్శకుడిగా ప్రేక్షకులు నన్ను గొప్పగా ఆదరించారు. నిర్మాతగా ఇప్పడే అడుగులు వేస్తున్నాను. దీనికి కూడా పెద్దపీట వెయ్యాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ సినిమా పెద్ద విజయం సాధించి ఇందులో పని చేస్తున్న అందరికీ మంచి పేరు రావాలి" అని కోరారు.

## ప్రభాస్ హీరోయిన్ స్కిన్ షో కి మతి పోతుంది

ప్రభాస్ హీరోయిన్ స్కిన్ షో కి మతి పోతుంది మహేష్ బాబు, సుకుమార్ కాంబోలో వచ్చిన '1 నేనొక్కడినే' సినిమాతో సినిమా ఇండస్ట్రీకి పరిచయం అయిన ముద్దుగుమ్మ కృతి సనన్. ఈ అమ్మడు తెలుగు లో మొదటి సినిమాతో కమర్షియల్ గా భారీ విజయాన్ని సొంతం చేసుకోలేక పోయింది. అయితే ప్రేక్షకులకు నోటెడ్ అయ్యింది. తెలుగు లో ఆఫర్ల కోసం చూడకుండానే బాలీవుడ్ నుంచి ఈ అమ్మడికి పిలుపు వచ్చింది. హీరో పంతీ సినిమా తో హిందీ సినిమా ల్లో అడుగుపెట్టిన ఈ అమ్మడు వెనక్కి తిరిగి చూసుకోకుండా దూసుకు పోతుంది. ప్రభాస్ తో ఈమె ఆదిపురుష్ లో నటించింది. సీత పాత్రకు భలే సెట్ అయ్యిందని విమర్శకులు సైతం ప్రశంసలు కురిపించారు. సోషల్ మీడియాలో రెగ్యులర్ గా అందాల ఆరబోత చేస్తూ పిచెక్కిస్తున్న ముద్దుగుమ్మ కృతి సనన్ మరోసారి ఈ చెక్స్ డ్రెస్ లో థైస్ ను ఎక్స్ పోజ్ చేస్తూ అందాల ఆరబోత చేసింది. ఈ మధ్య కాలంలో రెగ్యులర్ గా తన అందాల ఫోటో షూట్స్ తో వైరల్ అవుతున్న ఈ అమ్మడు ముందు ముందు మరిన్ని సౌత్ సినిమాలు చేయాలని ఇక్కడి వారు కోరుకుంటున్నారు. బాలీవుడ్ లో ఒక వైపు లేడీ ఓరింటెడ్ సినిమాలు చేస్తూ మరో వైపు రెగ్యులర్ కమర్షియల్ సినిమాలను చేస్తున్న ఈ అమ్మడు ఇలాంటి ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తే కచ్చితంగా మరింత బిజీ బిజీ అయ్యే అవకాశాలు ఉన్నాయని సినీ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.





## భరతనాట్యం అందరూ ఎంజాయ్ చేసే ఎంటర్ టైనర్

**: హీరో సూర్య తేజ ఏలే**

సూర్య తేజ ఏలే డెబ్యు మూవీ 'భరతనాట్యం'. దొరసాని ఫేమ్ కెవిఆర్ మహేంద్ర దర్శకత్వం వహించారు. పిఆర్ ఫిలింస్ పతాకంపై పాయల్ సరాఫ్ నిర్మించారు. మీనాక్షి గోస్వామి కథానాయిక. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ మంచి బజ్ ని క్రియేట్ చేశాయి. వేసవి కానుకగా ఏప్రిల్ 5న విడుదలకు కానుంది. నేపథ్యంలో హీరో సూర్య తేజ ఏలే విలేకరుల సమావేశంలో చిత్ర విశేషాలని పంచుకున్నారు. -నిజానికి నేను హీరో కావాలని అనుకోలేదు. చిన్నప్పటి నుంచి సినిమాల్లో కి రావాలి, డైరెక్షన్ చేయాలనే ఆసక్తివుండేది. కాలేజ్ పూర్తయిన తరవాత రచనపై ఆసక్తి ఏర్పడింది. కథలు రాయడం, నెరేట్ చేయడం.. ఇలా స్ట్రగులింగ్ లో వున్న సమయంలో హితేష్ గారికి నేను చెప్పిన కథ నచ్చింది. తర్వాత దర్శకుడు కెవిఆర్ మహేంద్ర గారికి కథ చెప్పాను. ఆయనకి నచ్చింది. ఈ సినిమాకి మీరు డైరెక్షన్ చేస్తే బావుంటుంది కోరాను. కథ నచ్చి అంగీకరించారు. కథ రాసినప్పడు నేను హీరోగా చేస్తానని అనుకోలేదు. నిజానికి ఇందులో నా పాత్ర ఏ కొత్త నటుడు చేసినా బావుటుంది. దర్శకుడు, నిర్మాతలు ఈ పాత్ర నేను చేస్తే బావుంటుందని సమిష్టి నిర్ణయం తీసుకున్న తర్వాత చేయడం జరిగింది. అజయ్ ఘోష్, టెంపర్ వంశీ, వైవా హర్ష పాత్రలు రాసినప్పడే వారినే అనుకున్నాను. వారి పాత్రలు చాలా డిఫరెంట్ గా వుంటాయి. డీవోపీ వెంకట్ చాలా అద్భుతమైన విజువల్స్ ఇచ్చారు. వివేక్ సాగర్ గారు రావడంతో సినిమా స్కేల్ మరింత గా పెరిగింది. -కెవిఆర్ మహేంద్ర గారితో పరిచయం వుంది. నేను ఆయనకు ఒక డ్రాఫ్ట్ స్క్రిప్ట్ ఇచ్చాను. అది ఆయనకు నచ్చింది. అప్పటికే ఆయన క్రైమ్ జోనర్ లో ఓ కథ అనుకుంటున్నారు. ఈ కథ ఆయనకు నచ్చుతుందనే నమ్మకంతో చెప్పాను. నా నమ్మకం నిజమైయింది. ఆయనకి నచ్చింది. కెవిఆర్ మహేంద్ర గారు చాలా క్లోజ్ గా వుంటారు. చాలా కామ్ గా వుంటారు. చాలా ఫ్రీడం ఇస్తారు. ఐడియాలని చాలా స్వేచ్ఛగా షేర్ చేసుకుంటారు. సినిమాని చాలా అద్భుతంగా తీశారు. -'భరతనాట్యం' ఫిక్షనల్ స్టొరీ. కానీ రియల్ లైఫ్ తో రిలేట్ చేసుకునేలా వుంటుంది. ఒక మనిషి షార్ట్ కట్ లో వెళితే ఏం జరుగుతుందనేది ఈ సినిమా పాయింట్. పర్శనల్ గా ఫీలైన స్ట్రగుల్స్ ని కామికల్ గా చేసి రాసింది. కమర్షియల్ గా చాలా మంచి ఎంటర్ టైనర్. -ఈ కథకు 'భరతనాట్యం' పర్ఫెక్ట్ టైటిల్. అది ఎలా అనేది సినిమా చూస్తున్నపుడు తెలుస్తుంది.



## ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన చరిత్ర 'జితేందర్ రెడ్డి'

ముదుగంటి క్రియేషన్స్ పై ముదుగంటి రవీందర్ రెడ్డి గారు నిర్మాతగా ఉయ్యాల జంపాల, మజ్ను సినిమాలతో దర్శకుడుగా గుర్తింపు తెచ్చుకున్న విరించి వర్మ దర్శకత్వంలో పేక మేడలు సినిమాతో నిర్మాతగా బాహుబలి, ఎవరికి చెప్పొద్దు వంటి సినిమాలతో నటుడిగా పేరు తెచ్చుకున్న రాకేష్ వర్రె లీడ్ రోల్ లో నటించిన సినిమా జితేందర్ రెడ్డి. 1980 కాలంలో జరిగిన వాస్తవిక సంఘటనలు ఆధారంగా పొలిటికల్ డ్రామాగా ఈ సినిమా తెరకెక్కుతోంది. రియా సుమన్, చత్రపతి శేఖర్, సుబ్బరాజు మరియు రవి ప్రకాష్ ఇతర ముఖ్య పాత్రలో నటించారు. గతంలో ఈ సినిమాకి సంబంధించిన టైటిల్ ఫస్ట్ లుక్ పోస్టర్లు సినిమా పైన అంచనాలను పెంచేసాయి. కాగా ఈ సినిమాకి సంబంధించిన గ్లింప్స్ రిలీజ్ వేడుక చాలా ఘనంగా జరిగింది. హీరో రాకేష్ వర్రె మాట్లాడుతూ : క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా మొదలై మిర్చి బాహుబలి సినిమాలతో ప్రేక్షకులకు దగ్గర అయ్యి ఎవరికీ చెప్పొద్దు సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్నాను. ఎవరికీ చెప్పొద్దు సక్సెస్ కి కారణం ప్రేక్షకులు, మీడియానే. మీడియా సపోర్ట్ లేకుండా ఇండస్ట్రీలో ఏది జరగదు. మీ మీడియా సపోర్ట్ ఉండాలని ఫస్ట్ ఈ గాథరింగ్ తో మొదటి అడుగు మొదలుపెట్టాం. ఈ సినిమా మేము అనుకున్నట్టుగా అవ్వడానికి కారణం నలుగురు మెయిన్ పర్సన్స్. ప్రొడ్యూసర్ ముదుగంటి రవీందర్ రెడ్డి గారు, డైరెక్టర్ విరించి వర్మ, డిఓపి జ్ఞాన శేఖర్ గారు, ఉమా గారు మరియు వాణి గారు. నేను శేఖర్ గారే నన్ను ఈ సినిమాకి సజెస్ట్ చేశారు. అప్పటికే రెండు సినిమాలు ఒప్పకొన్న నేను విరించి వర్మ చెప్పిన కథ నచ్చడంతో ఆ సినిమాలను పక్కనపెట్టి ఈ సినిమా చేయడానికి ఒప్పుకున్నాను. ప్రొడ్యూసర్ రవీందర్ రెడ్డి గారు తన అన్న జితేందర్ రెడ్డి కథని ప్రజలకు చెప్పాలనుకునే తాపత్రయం బాగా నచ్చింది. కచ్చితంగా ఈ సినిమా ప్రేక్షకులకు నచ్చుతుందని మంచి సక్సెస్ చేస్తారని ఆశిస్తున్నాను అన్నారు.

## 11న 'గీతాంజలి మళ్ళీ వచ్చింది'



అందాల నటి అంజలి 'గీతాంజలి' ట్రెండ్ సెట్టర్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం "గీతాంజలి మళ్లీ వచ్చింది" చిత్రం మీద అందరి దృష్టి పడింది. ఈ చిత్రాన్ని శివ తుర్లపాటి దర్శతక్వంలో MVV సినిమాస్‌తో కలిసి కోన ఫిల్మ్ కార్పొరేషన్‌పై కోన వెంకట్ నిర్మించారు. అంజలికి ఇది 50వ చిత్రం.దీంతో ఈ చిత్రం ఆమెకు ప్రత్యేకంగా మారింది. హారర్ కామెడీ జోనర్‌లో భారీ బడ్జెట్‌తో రూపొందిన 'గీతాంజలి మళ్లీ వచ్చింది' చిత్రాన్ని ఏప్రిల్ 11న విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా బుధవారం ఈ మూవీ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా.. చిత్ర దర్శకుడు శివ తుర్లపాటి మాట్లాడుతూ ''గీతాంజలి మళ్ళీ వచ్చింది' ట్రైలర్ అందరికీ నచ్చే ఉంటుంది. సినిమా అంతకు మించి ఉంటుంది. అందరి సపోర్ట్‌తో ఇక్కడి వరకు చేరుకున్నాం. అంజలిగారికి ఇది 50వ సినిమా. ఆమెకు ఈ సందర్భంగా అభినందనలు. శీనన్న, రాజేషన్న, శంకర్, యాదంరాజు సహా అందరికీ థాంక్స్. ఎడిటర్ ఛోటా కె.ప్రసాద్, ప్రవీణ్ లక్కరాజు మంచి మ్యూజిక్ తో పాటు మంచి బ్యాగ్రౌండ్ స్కోర్ ఇచ్చారు. ఏప్రిల్ 11న మూవీ రిలీజ్. సినిమా చూసి ఎంకరేజ్ చేస్తారని భావిస్తున్నాం'' అన్నారు. నిర్మాత డివివి. దానయ్య మాట్లాడుతూ ''గీతాంజలి మళ్ళీ వచ్చింది' ట్రైలర్ చాలా అద్భుతంగా ఉంది. గీతాంజలి కంటే గీతాంజలి మళ్ళీ వచ్చింది పెద్ద హిట్ కావాలని కోరుకుంటున్నాను. కోన వెంకట్ గారికి ఈ సినిమాతో చాలా మంచి పేరు రావాలని కోరుకుంటున్నాను'' అన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.